పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 271 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం శుక్రవారం 7 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 271 PAGES : 8 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : THADEPALLI GUDEM FRI 7 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

బొండా ఉమా రౌడీలను పోగేసి దాడికి పాల్పడ్డారు

- వైసీపీ దీక్షా శిబిరంపై అధికారమదంతో బొండా ఉమా దాడి చేశారన్న పేర్ని నాని
- ఇలాంటి దాడులు రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చలా మిగిలిపోతాయని వ్యాఖ్య
- ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్న పేర్ని నాని

పెన్ పవర్ డెస్క్:విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ చేపట్టిన నిరాహార దీక్షా శిబిరంపై టీడీపీ శ్రేణులు దాడి చేసి టెంట్‌ను తొలగించారంటూ మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమా అధికారమదంతో రౌడీలను పోగేసి ఈ దాడికి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీ జరుపుతున్న ఇటువంటి దాడులు ఒక మాయని మచ్చగా మిగిలిపోతాయని విమర్శించారు.బొండా ఉమా

- మిగతా 2లో

పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?

జగన్‌పై మంత్రి అనిత విమర్శలు

- పరామర్శల పేరుతో బలప్రదర్శన చేస్తున్నారని ఆరోపణ
- నిందితులను పరామర్శిస్తున్నారని విమర్శ
- జగన్ పర్యటనల వీడియోలు ప్రదర్శించిన అనిత
- అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదని వైకాపాపై ఆరోపణ
- పరామర్శల వల్ల ముగ్గురు చనిపోయారని ఆరోపణ
- ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్న

- మిగతా 2లో

చంద్రబాబు, లోకేశ్ జోలికొస్తే
తోలు తీస్తాం

వైసీపీ నేతలకు బొండా ఉమా తీవ్ర హెచ్చరిక

- విజయవాడలో వైసీపీ నేతల దీక్షపై బొండా ఉమా ఫైర్
- డీఎస్సీపై చర్చకు రమ్మంటే పారిపోయారని ఎద్దేవా
- వెల్లంపల్లి ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తామని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ నేతలు చేపట్టిన నిరాహార దీక్ష వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన ఘాటుగా స్పందించారు. డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేయడంపై మండిపడిన ఆయన... అసలు అక్రమాలపై చర్చకు రమ్మంటే వైసీపీ నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు.పోలీసుల అనుమతి లేకుండా రోడ్డుపై కూర్చుని చంద్రబాబు, లోకేశ్‌లను బూతులు తిడితే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "శాంతియుతంగా నిరసన

- మిగతా 2లో

ఎన్నికలకు సిద్ధంకండి..

ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలు ఉండండి:

మంత్రులకు నారా లోకేశ్ సూచన

- స్థానిక ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయన్న నారా లోకేశ్
- భారీ విజయం లక్ష్యంతో క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచన
- ఎల్-నినో పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్న లోకేశ్

పెన్ పవర్ డెస్క్:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన ప్రజా సమస్యలపై తన సహచర మంత్రులకు నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. స్థానిక పోరు

- మిగతా 2లో

వైసీపీ అరాచకాలకు చెక్ పెట్టడానికి
రెండు నిమిషాలు చాలు

కేబినెట్ భేటీలో చంద్రబాబు

- రాజకీయం ముసుగులో జగన్ నేరాలకు పాల్పడుతున్నారన్న చంద్రబాబు
- డీఎస్సీపై వైసీపీ శ్రేణులు కావాలనే వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శ
- వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కూటమి శ్రేణులకు పిలుపు



పెన్ పవర్ డెస్క్:రాజకీయం ముసుగులో మాజీ సీఎం జగన్ తీవ్ర నేరాలకు పాల్పడుతున్నారని, వైసీపీ నేతల అరాచకాలకు చెక్ పెట్టడానికి తమకు కేవలం రెండు నిమిషాలు చాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఘాటుగా హెచ్చరించారు. అమరావతి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీ ప్రక్రియపై కోర్టు చివాట్లు పెట్టినా పట్టించుకోకుండా వైసీపీ శ్రేణులు కావాలనే వివాదాలు సృష్టిస్తూ రాద్ధాంతం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.డీఎస్సీ వ్యవహారంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని, తప్పుడు ఆరోపణలను క్షేత్రస్థాయిలో గట్టిగా తిప్పికొట్టాలని టీడీపీ నేతలు, శ్రేణులకు సీఎం సూచించారు. జగన్ ఎక్కడైనా పరామర్శలకు వస్తున్నారంటేనే అసలు ఏం జరుగుతుందోనని జనాలు భయపడే పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు.

చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక..
ఒక్కో కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

- 'నేతన్న సేవలో' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల సాయం
- చేనేత వినోత్సవం సందర్భంగా చీరాలలో సీఎం చేతుల మీదుగా పథకం ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్ల ప్రయోజనం
- ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే పింఛన్లతో పాటు పలు సంక్షేమ పథకాల అమలు
- చీరాల పర్యటనలో నేతన్నలతో ముఖాముఖి భేటీ కానున్న సీఎం చంద్రబాబు

- మిగతా 2లో

డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్..
విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు

- విశాఖపై పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి
- నైట్ ఫ్రాంక్ నివేదికలో ముంబయికి ప్రపంచ టాప్-15లో చోటు
- హైదరాబాద్‌కు భారీ ప్రాజెక్టుల వరుస
- విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల అవకాశాలు
- క్లౌడ్, ఏఐతో పెరుగుతున్న డిమాండ్
- భారత్‌కు బలపడుతున్న గ్లోబల్ గుర్తింపు

- మిగతా 2లో

పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్.. ఏపీ ప్రతిపాదన వెనక్కి

- పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం
- ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం
- ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు
- పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం
- సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన
- వివాదాల తర్వాతే కొత్త దరఖాస్తు పంపాలని హితవు

- మిగతా 2లో

రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్‌ధన్' పథకం

- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం
- గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం

- మిగతా 2లో

హైదరాబాద్ వాసులకు చల్లని కబురు..
శనివారం వరకు వర్షాలు

- హైదరాబాద్‌లో శనివారం వరకు ఉరుములతో కూడిన వర్షాలు
- ప్రస్తుతం 12 శాతంగా ఉన్న వర్షపాతం లోటు తగ్గే అవకాశం
- తెలంగాణ వ్యాప్తంగా సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదు
- కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా అదనపు వర్షపాతం

- మిగతా 2లో

యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం
- సాధారణ వినియోగదారులకు ప్రభావం ఉండదని సంకేతాలు

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026'ను లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది.ప్రస్తుతం



డీప్‌ఫేక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..
3 గంటల్లో తొలగించాల్సిందే

- డీప్‌ఫేక్‌లపై కేంద్రం కఠిన నిబంధనలు
- సున్నితమైన ఫిర్యాదుల పరిష్కారానికి 2 గంటలే
- ఏఐ కంటెంట్‌కు గుర్తింపు వివరాలు తప్పనిసరి
- ఆటోమేటెడ్ వ్యవస్థలతో పర్యవేక్షణ
- డీప్‌ఫేక్ గుర్తింపునకు ఐఐటీల సాంకేతికత
- ఫిర్యాదుల కోసం అప్పీల్ వ్యవస్థ, 'సహయోగ్' పోర్టల్

పెన్ పవర్ డెస్క్:సోషల్ మీడియాలో కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోలు, ఫొటోలకు అడ్డుకట్ట వేసేందుకు

- మిగతా 2లో

కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం..
దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్?'

- సెప్టెంబర్ నుంచి 'క్యా బోల్తీ పబ్లిక్?' ప్రచారం
- దేశవ్యాప్తంగా ప్రజలతో నేరుగా సంభాషణ
- విద్య వ్యాణిజ్యీకరణపై సీజేపీ విమర్శలు
- ఫీజుల భారం తగ్గించాలని డిమాండ్
- నిరుద్యోగాన్ని ప్రధాన సమస్యగా ప్రస్తావన
- ఎన్నికలకు దూరంగా ఉంటామని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:జంతర్‌మంతర్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌లపై చేపట్టిన ఆందోళనల తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్ణయించింది. సెప్టెంబర్ నుంచి 'క్యా బోల్తీ పబ్లిక్?'

- మిగతా 2లో

ఎడిటర్ వ్యూ

జనం వచ్చారని గెలిచినట్లేనా?

ఎత్తుగడలు ఎక్కడ?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం పోటెత్తుతున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఆయనకు జేజేలు కొడుతున్నారు. కానీ ఆ జేజేలు ఓట్ల రూపంలో మారతాయా? అన్నది పెద్ద డౌటు. ఎందుకంటే జగన్ పర్యటనలకు వచ్చిన జనం ఎన్నికల సమయంలో ఓట్లు వేస్తారన్న గ్యారంటీ లేదు. జన సమూహాన్ని చూసి ఇక తాము గెలిచినట్లేనని వైసీపీ సీనియర్ నేతలు మాత్రం మురిసి పోవడం లేదు. ఎందుకంటే జగన్ కు ఇప్పటి నుంచి కాదు. 2012లో వైసీపీ పార్టీ పెట్టిన నాటి నుంచి జగన్ ఎక్కడ పర్యటనలకు వెళ్లినా వేలాది మంది వస్తున్నారు. స్థానిక నేతలు వారిని తరలిస్తున్నారా? లేక స్వచ్ఛందంగా తరలివస్తున్నారా? అన్నది పక్కన పెడితే వారిని చూసి గెలిచేస్తామనుకుంటే అంతకు మించిన వెర్రితనం మరొకటి ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

బయటకు వస్తే చాలు...

గత పథ్నాలుగేళ్ల నుంచి జగన్ బయటకు వస్తే చాలు.. అది ఏ పర్యటన అయినా.. ఏ ప్రాంతమయినా తండోపతండాలుగా తరలి వస్తున్నారు. కానీ జగన్ గెలిచింది కేవలం 2019 మాత్రమేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. జగన్ కు వచ్చే జనాలను చూసిన వారికి ఎవరికైనా ప్రతి ఎన్నికల్లో జగన్ గెలుస్తారని భావిస్తారు. కానీ 2014, 2024లోదారుణ ఓటమికి గల కారణాలను మాత్రం ఇప్పటికీ వైసీపీ అధినేత జగన్ తెలుసుకోలేకపోతున్నారని అంటున్నారు. అనేక అంశాలు ఎన్నికలలో ప్రభావితం చేయనున్నాయి. కేవలం జన బలం మాత్రమే కాదు. యాటిట్యూడ్, విధానాలు, అభ్యర్థు ఎంపిక వంటి అంశాలు కీలకంగా పనిచేస్తాయి. అంతే తప్ప జనం వచ్చినంత మాత్రాన గెలిచినట్లు కాదని, రానంత మాత్రాన ఓడినట్లు కాదని కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

చేయాల్సిందిదీ...

జగన్ పర్యటనల్లో జనసందోహాన్ని చూసిన వారు ఎవరైనా ఇంత ఫాలోయింగ్ ఏంటి సామీ అని ఆశ్చర్యపడకమానరు. ఇటీవల కాలంలో ఆయన వరసగా పర్యటనలు చేస్తున్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో జగన్ పర్యటనలు వైసీపీ నేతల మాటల్లో సూపర్ సక్సెస్ అయ్యాయి. నిజమే.. సూపర్ సక్సెస్ అయింది నిజమే కాని దాని వల్ల అధికారం లభిస్తుందా? అన్నది పెద్ద సందేహం. ఎందుకంటే ఎన్నికల్లో ఎలక్షనీరింగ్ ముఖ్యం. ఇందులో టీడీపీని కొట్టేవారు లేరు. ఒక స్కెచ్ ప్రకారం, చంద్రబాబు వ్యూహాల ప్రకారం ఎన్నికల వేళ ఫలితం తారుమారయ్యేటట్లు చేయగలరు. అందుకే జనాన్ని చూసి గెలిచామని ఊహించుకుని ఊహల లోకంలో విహరించడం కంటే ...క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ కమిటీలను బలోపేతం చేసుకోవడం, అభ్యర్థుల ఎంపిక సక్రమంగా చేయడం, ప్రత్యర్థుల ఎత్తులు ముందుగానే పసిగట్టి వాటికి పై ఎత్తులు వేస్తేనే గెలవగలమని ఉత్తరాంధ్ర సీనియర్ నేత ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానించడాన్ని ఎవరూ కాదనలేరు. ఈ విషయాన్ని జగన్ తెలుసుకుంటే మంచిదని అంటున్నారు.

డీప్‌ఫేక్‌లపై కేంద్రం ఉక్కుపాదం.. 3 గంటల్లో తొలగించాల్సిందే

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. అక్రమ కంటెంట్‌పై ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే తొలగించాలని మధ్యవర్తి వేదికలకు (ఇంటర్మీడియరీలు) ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఈ గడువు 36 గంటలు ఉండేది. లోక్‌సభలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ వివరాలు వెల్లడించారు. డీప్‌ఫేక్‌లు, ఏఐతో రూపొందించిన తప్పుడు సమాచారం పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ నిబంధనలను బలోపేతం చేసినట్లు చెప్పారు.నగ్న చిత్రాలు, వ్యక్తుల వేషధారణను అనుకరించడం, అశ్లీల కంటెంట్ వంటి సున్నితమైన అంశాలపై వచ్చే ఫిర్యాదులను ఇకపై రెండు గంటల్లోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. గతంలో ఇందుకు 24 గంటల గడువు ఉండేది.ఏఐతో రూపొందించిన కంటెంట్‌కు స్పష్టమైన గుర్తింపు, సోర్స్ వివరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికలను కేంద్రం ఆదేశించింది. దీంతో వినియోగదారులు అది నిజమైనదా, కృత్రిమంగా రూపొందించిందా అనేది సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది.చట్టాలను ఉల్లంఘించే డీప్‌ఫేక్ కంటెంట్ తయారీ, ప్రచారాన్ని అడ్డుకునేందుకు ఆటోమేటెడ్ సాంకేతిక వ్యవస్థలను వినియోగించాలని కూడా సూచించింది. బాలల లైంగిక దోపిడీ, అనుమతి లేకుండా వ్యక్తిగత చిత్రాల ప్రచారం, వేషధారణ మోసాల వంటి కంటెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.డీప్‌ఫేక్‌లను గుర్తించేందుకు ఐఐటీ జోధ్‌పూర్, ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి చేసిన ప్రత్యేక వ్యవస్థలను కూడా కేంద్రం ప్రస్తావించింది. అలాగే ఫిర్యాదుల పరిష్కారం కోసం గ్రీవెన్స్ అధికారుల నియామకం, కేంద్ర స్థాయిలో అప్పీల్ వ్యవస్థ, 'సహయోగ్' పోర్టల్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపింది.

చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక.. ఒక్కో కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది.ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది.చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం
కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు జాంద్రపేటలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నేతన్నలతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4:10 గంటలకు కొత్తపేటలో టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశంలో పాల్గొని, తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?

వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఆయన బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. బాధితులను కాకుండా నిందితులను పరామర్శించడం ఏంటని జగన్‌ను నిలదీశారు. ఆయన పర్యటనల్లో చోటుచేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను మీడియాకు ప్రదర్శించారు."వైకాపా నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. బెట్టింగ్‌లో నష్టపోయి మృతి చెందిన వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారు. ఆయన కారు కింద ఓ వ్యక్తి పడినా పట్టించుకోకుండా వెళ్లిపోయారు.
అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా వైకాపా కార్యకర్తలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పరామర్శల సమయంలో మహిళలపై కూడా దాడులు జరుగుతున్నాయి. పోలీసులను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు" అని ఆరోపించారు.పరామర్శల పేరుతో నిర్వహిస్తున్న బలప్రదర్శనల వల్ల ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అనిత అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని అయినా జరిగిందా అని జగన్‌ను ప్రశ్నించారు.

పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్.. ఏపీ ప్రతిపాదన వెనక్కి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.
కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది.ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర
వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది.
రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

హైదరాబాద్ వాసులకు చల్లని కబురు.. శనివారం వరకు వర్షాలు

హైదరాబాద్‌వాసులకు భారత వాతావరణ శాఖ ఊరటనిచ్చే వార్త అందించింది. శనివారం వరకు హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలుల వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వర్షాలతో నగరంలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు హైదరాబాద్‌లో సాధారణంగా 313.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ, కేవలం 277.3 మి.మీ. మేర మాత్రమే కురిసింది. దీనివల్ల సుమారు 12 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. రాబోయే వర్షాలతో ఈ లోటు భర్తీ కావడంతో పాటు, రాష్ట్రంలోని జలాశయాల నీటి మట్టాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం దాదాపు సాధారణ స్థితిలోనే ఉంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 402.1 మి.మీ. కాగా, ఇప్పటివరకు 379 మి.మీ. నమోదైంది. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 581 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 442.6 మి.మీ. మాత్రమే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి.రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన తాజా బులెటిన్‌లో పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేశారు.

రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్‌ధన్' పథకం

వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్‌ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది.2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి.సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది.
కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది.సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం.. దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్?'

- మొదటి పేజి తరువాయి

పేరుతో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటించారు.ఛత్రపతి శంభాజీనగర్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ కోర్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత దీప్కే మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.దేశంలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారిందని దిప్కే విమర్శించారు. మొదటి తరగతి ప్రవేశానికే రూ.లక్షల ఫీజులు, భారీ విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, ఉద్యోగ కుటుంబాలు పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ఉన్నత విద్య, కోచింగ్ పేరుతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్య ప్రతి ఒక్కరి హక్కని, అది అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ అక్రమాలపై జరిగిన ఆందోళనల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని దిప్కే గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం కూడా అత్యంత కీలక సమస్యగా మారిందన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. అధికారాన్ని ప్రశ్నించే స్వతంత్ర పాత్రను మీడియా పోషించాలని కోరారు.సీజేపీ ఎన్నికల్లో పోటీ చేయదని, ప్రజల హక్కుల పరిరక్షణ, పాలనలో సంస్కరణల కోసం ఒత్తిడి తెచ్చే శక్తిగా పనిచేస్తుందని దిప్కే స్పష్టం చేశారు.

బొండా ఉమా రౌడీలను పోగేసి దాడికి పాల్పడ్డారు

- మొదటి పేజి తరువాయి

వంటి రౌడీలను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శునకానందం పొందుతున్నారని, అయితే ఈ ఆనందం ఎంతో కాలం నిలవదని పేర్ని నాని మండిపడ్డారు. శిశుపాలుడి పాపాలు పండినట్లే చంద్రబాబు ప్రభుత్వ పాపాలను కూడా ప్రజలు లెక్కిస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. "చంద్రబాబును ఏమైనా అంటే ఇళ్లకు వచ్చి కొడతామని బెదిరిస్తున్నారు. మీ చేతనైంది చేసుకోండి, ఎంతమందిని కొడతారో మేమూ చూస్తాం" అంటూ సవాల్ విసిరారు.

చంద్రబాబు, లోకేశ్ జోలికొస్తే తోలు తీస్తాం

- మొదటి పేజి తరువాయి

తెలపాలనుకుంటే ధర్నా చౌక్‌లో చేసుకోవాలి. అంతేకానీ రోడ్డుపై కూర్చుని మా నాయకులపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం. తోలుతీస్తాం. వెల్లంపల్లి శ్రీనివాస్ ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తాం" అని హెచ్చరించారు. ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే ఇకపై సహించేది లేదని, ప్రతిఘటన తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్.. విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు

భారత్ డేటా సెంటర్ రంగంలో వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. విశాఖపట్నం భారీ స్థాయి కొత్త డేటా సెంటర్ ప్రాజెక్టులకు ఆకర్షణీయ గమ్యంగా మారుతోంది. ఈ విషయాలు నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన తాజా నివేదికలో వెల్లడయ్యాయి.ప్రపంచంలోని 36 ప్రధాన డేటా సెంటర్ మార్కెట్లపై నిర్వహించిన అధ్యయనంలో ముంబయి ఆపరేషనల్ సామర్థ్యం పరంగా 15వ స్థానంలో నిలిచింది. అభివృద్ధి దశలో ఉన్న ప్రాజెక్టుల జాబితాలో 11వ స్థానాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ ప్రస్తుతం 151 మెగావాట్ల సామర్థ్యంతో 27వ స్థానంలో ఉన్నా, 2.2 గిగావాట్లకు పైగా అభివృద్ధి ప్రణాళికలతో 19వ స్థానంలో నిలిచి వేగంగా విస్తరిస్తున్న కేంద్రంగా గుర్తింపు పొందింది.చెన్నై ఆగ్నేయాసియా ఇంటర్నెట్ ట్రాఫిక్‌కు కీలక కేంద్రంగా బలపడుతుండగా, బెంగళూరు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, పరిశోధన సంస్థల పెట్టుబడులను ఆకర్షిస్తోంది.మరోవైపు పూణె, ఢిల్లీ ఎన్‌సీటీ ప్రాంతంలో కూడా డేటా సెంటర్ల సామర్థ్యం పెరుగుతోంది. రెండో శ్రేణి నగరాల్లో విశాఖపట్నం, జామ్‌నగర్ భారీ గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ ప్రాజెక్టులకు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలు, సముద్రగర్భ కేబుల్ కనెక్టివిటీ ప్రణాళికలు ఇందుకు దోహదపడుతున్నాయని వెల్లడించింది.క్లౌడ్ సేవల వినియోగం పెరగడం, కృత్రిమ మేధ వినియోగం విస్తరించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదగడం వల్ల భారత్‌లో డేటా సెంటర్లకు డిమాండ్ మరింత పెరుగుతోందని నైట్ ఫ్రాంక్ ఇండియా అభిప్రాయపడింది. విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల విస్తరణ, వేగవంతమైన అనుమతులు ఉంటే రానున్న దశాబ్దంలో భారత్ ప్రపంచంలోనే కీలక డేటా సెంటర్ల కేంద్రంగా ఎదిగే అవకాశముందని పేర్కొంది.

యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

- మొదటి పేజి తరువాయి

యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది.ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది.అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

ఎన్నికలకు సిద్ధంకండి..

- మొదటి పేజి తరువాయి

అనుకున్న సమయానికే జరుగుతుందని స్పష్టం చేసిన లోకేశ్, కూటమి అభ్యర్థుల భారీ విజయానికి పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయికి వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా నాయకులు ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలైనా గడిపి, వైసీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం తెచ్చిన సంక్షేమాన్ని క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఈ ఉదయం మంత్రులతో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు సూచించారు.ఇదే సమావేశంలో అసెంబ్లీ వ్యూహంపైనా చర్చించారు. రాష్ట్రంలో ఉన్న ఎల్-నినో పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. జలాశయాల్లోకి నీరు చేరుతుండటం కొంత ఊరటనిచ్చినప్పటికీ... ప్రభుత్వం వైపు నుంచి తొలి ప్రాధాన్యత తాగునీటి సరఫరాకే ఇవ్వాలని, ఆ తర్వాత పశుగ్రాస కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభను సరైన వేదికగా మలుచుకోవాలని మంత్రులకు పిలుపునిచ్చారు.

సచివాలయాల్లో ఖాళీలు-ప్రజలకు చుక్కలు...

వీఆర్వో లను వెంటనే నియమించాలి

కూనవరం,పెన్ పవర్,ఆగస్టు6. కూనవరం మండలంలోని 11గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వీఆర్వో మరియు ఇతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.ప్రస్తుతం 11 సచివాలయాలకు కేవలం 5 మంది వీఆర్వో లే ఉండటంతో ప్రజలకు సేవలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు.ఒక్కో వీఆర్వో కి 2-3 సచివాలయాల బాధ్యతలు ఉండటం,ఎస్ఐఆర్ సర్వే పనులు కూడా అదనంగా ఉండటంతో వారు పని ఒత్తిడితో సతమతమవుతున్నారన్నారు. సచివాలయ సిబ్బందిని పోలవరం సర్వేలు,ఐటీడీఏ పనులకు వినియోగించడం వల్ల గ్రామస్థాయిలో సేవలు దెబ్బతిన్నాయని విమర్శించారు. అందువల్ల కూనవరం మండలంలోని అన్ని సచివాలయాల్లో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సిపిఎం ప్రభుత్వాన్ని కోరింది.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాసరావు,తెల్లం తమ్మయ్య,వికె కన్నయ్య,తొండా లక్ష్మయ్య పాల్గొన్నారు.

చట్టవిరుద్ధ బంద్‌లు, ర్యాలీలకు అనుమతి లేదు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఎస్పీ అమిత్ బర్దర్

రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 6: ఆగస్టు 8, 9 తేదీల్లో కొన్ని సంఘాలు బంద్‌లు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించనున్నట్లు వస్తున్న సమాచారంపై పోలవరం జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఈ మేరకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఇన్‌చార్జి) అమిత్ బర్దర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లా పరిధిలో ఎటువంటి బంద్‌లు, ర్యాలీలు, రహదారి దిగ్బంధనలు నిర్వహించేందుకు పోలీసు శాఖ నుంచి ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసివేయించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్తులకు నష్టం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు.ముందస్తు అనుమతి లేకుండా బంద్‌లు, ర్యాలీలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా లేదా ఇతరులను ప్రేరేపించినా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)తో పాటు అమలులో ఉన్న ఇతర చట్టాల ప్రకారం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు వదంతులు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న అసత్య సమాచారాన్ని నమ్మకుండా తమ దైనందిన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ అమిత్ బర్దర్ విజ్ఞప్తి చేశారు.

ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం సహించం

- హెచ్ఎంకు మెమో జారీ చేయాలని ఆదేశం
- గంగవరం లో పాఠశాలలు, వసతి గృహాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి

గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 6: ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి హెచ్చరించారు. నాణ్యతలో లోపాలు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి (హెచ్ఎం) మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పర్యటనలో భాగంగా గురువారం గంగవరం మండలంలోని కొత్తాడ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, నిల్వల నిర్వహణను పరిశీలించి, వంటకాలను స్వయంగా రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల వసతి గృహంలో సంక్షేమ అధికారిపై విద్యార్థులు పలు ఫిర్యాదు చేయడంతో గంజి మాల దేవి సంబంధిత సిబ్బందిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేయగా పురుగులు పట్టిన ఆహార పదార్థాలు గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించడంతో పాటు పాడైన ఆహార పదార్థాలను బయటపడేయించారు.హాస్టల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రత, నిల్వల నిర్వహణను పూర్తిగా మెరుగుపరచి పది రోజుల్లో పరిస్థితిని చక్కదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతమైతే బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమా, జిల్లా సివిల్ సప్లై అధికారి ఐ. రాజేశ్వరి, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, సహాయక గిరిజన సంక్షేమ అధికారి జె. శంభుడు, సీడీపీఓ ప్రత్యూష, సుచరిత, ఆదిలక్ష్మి, డాక్టర్ నీలిమ, ఏటీఓ చిన్నబాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాఘవ తదితర అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లకు లిఫ్ట్ సౌకర్యం కల్పిస్తాం: ఎమ్మెల్యే బొలిశెట్టి

టిడ్కో దరఖాస్తు సొమ్ము రిఫండ్ తో సమస్య పరిష్కారం.

తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 06:టిడ్కో ఇళ్లకు లిఫ్ట్ సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు.టిడ్కో ఇళ్ల కోసం గతంలో డబ్బులు చెల్లించిన దరఖాస్తుదారులకు ఆ సొమ్మును కూటమి ప్రభుత్వం తిరిగి అందజేస్తోందని అన్నారు. టిడ్కో దరఖాస్తు సొమ్మును తిరిగి చెల్లింపు కార్యక్రమాన్ని స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో, కమిషనర్ ఏసుబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో అప్పటి ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యమైన గృహాలు అందించాలనే లక్ష్యంతో ఎల్అండ్‌టీ సంస్థ ద్వారా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. నిర్మాణాలు పూర్తయినా కొంతమందికి ఇళ్లు అందలేదని, అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల పంపిణీని నిర్లక్ష్యం చేయడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ఈ సమస్యను అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రస్తావించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం ప్రభుత్వం సుమారు రూ.1 కోటి విడుదల చేసి, అర్హులైన 200 మంది లబ్ధిదారులకు వారు చెల్లించిన డబ్బులను తిరిగి చెల్లించే ప్రక్రియ ప్రారంభించిందన్నారు. చెల్లింపు రసీదులు, ఆధార్ తదితర ఆధారాలతో కమిషనర్ కార్యాలయంలో డీడీలను పొందాలని లబ్ధిదారులకు సూచించారు.పై అంతస్తుల్లో ఇళ్లు కేటాయించిన వృద్ధులు, దివ్యాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టిడ్కో అపార్ట్‌మెంట్‌లలో లిఫ్టులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునే దిశగా ఆలోచన జరుగుతోందన్నారు.

టిడ్కో పేరుతో గతంలో నమోదైన రుణాల కారణంగా సిబిల్ స్కోరు దెబ్బతిని బ్యాంకు రుణాలకు అర్హత కోల్పోయిన వారికి కూడా ప్రభుత్వం పరిష్కారం చూపేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

గతంలో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన టిడ్కో గృహ పథకాన్ని ఆ తర్వాత అధికారం చేపట్టిన జగన్ ఆ పథకాన్ని కొనసాగించకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అలాగే తాడేపల్లిగూడెంలో అభివృద్ధి పనులు కూడా నిలిచిపోయాయని విమర్శించారు. బాధ్యత రహితంగా అవినీతి అక్రమాలతో కొనసాగిన వైసీపీ పాలన వల్ల రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అవస్థలు పాలయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నీతివంతమైన పరిపాలనలో రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు తీస్తుందని తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆత్మ ద్వారా గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం

వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 6 : మండలంలో చామగడ్డ పంచాయతీ జంగాల తోట వద్ద రైతులకు ఆత్మ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండలం వ్యవసాయ అధికారిని ఎం సుజాత తెలిపారు.

గురువారం ఏవో సుజాత అధ్యక్షతన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఆర్ ప్రవీణ్ బాబు, పుష్పవతి హార్టికల్చర్ సైంటిస్టులు పాల్గొన్నారు. రైతులకు ఎల్ నినో ప్రభావం వలన సోయా, మునగ పంటలు వేసుకోవాలన్నారు. భూముల తేమ శాతం తగ్గకుండా పచ్చిరొట్ట పైర్లను వేసుకోవాలని తెలిపారు. జీడి మామిడి తోటలో యాజమాన్యం, హార్టికల్చర్ పంటల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం డిపిఎం వై.రాబిన్ సుదర్శన్ మాట్లాడుతూ సీడ్ పెల్లెట్స్, సేంద్రీయ పద్ధతి, పీ ఎం డి ఎస్ కిడ్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల,రాజవొమ్మంగి ఏవోలు సిహెచ్ శివ శ్రీనివాస్, పి చక్రధర్, వివిధ సచివాలయాల అగ్రికల్చరల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినిలకు అవగాహన సదస్సు

వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 6 : మండలంలోని చవిటి దిబ్బల పంచాయతీ తోటకూర పాలెం లో ఉన్న కేజీబీవీ విద్యార్థినిలకు వివిధ సమస్యలపై అవగాహన సదస్సు గురువారం మధ్యాహ్నం నిర్వహించడం జరిగిందని వై. రామవరం ఎస్సై పృథ్వి యాదవ్ తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం డి.ఎస్.పి అస్రాఫ్ అలీ, అడ్డతీగల సీఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో రహదారి భద్రత, మహిళల భద్రత, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్ లపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

డాక్టర్ ప్రియాంకపై దాడి, యువకుడు హత్య ఘటనలపై ఎంపీ పురందేశ్వరి దిగ్భ్రాంతి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 6:నగరం లో వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రియాంకపై జరిగిన దాడి, గోరక్షణపేట హత్య ఘటనలపై ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రియాంక (28)పై కొందరు యువకులు ఉద్దేశపూర్వకంగా కారుతో ఢీ కొట్టిన ఘటన అత్యంత దారుణమని పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి గురువారం న్యూ ఢిల్లీ నుంచి విడుదల చేసిన ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు.

ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆమె, ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

బాధితురాలి పరిస్థితి అత్యంత విషమంగా మారి, వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించాల్సి రావడం ఎంతో కలచివేసిందని పేర్కొన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న యువ వైద్య విద్యార్థినిపై ఇంత అమానుషంగా ప్రవర్తించడం సమాజానికి మచ్చ అని ఆమె అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయిలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారికి తగిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని తెలియచేశారు.

స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోరక్షణపేటలో జరిగిన చెవ్వేటి బుజ్జిబాబు హత్య ఘటనను ఎంపీ తీవ్రంగా ఖండించారు. పాత గొడవల నేపథ్యంలో జరిగిన ఈ దాడిలో బుజ్జిబాబు మృతిచెందడం దురదృష్టకరమని తెలిపారు. ఈ ఘటనలో సంబంధిత నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని పోలీసు అధికా రులను కోరారు.

జాతీయ రహదారి 365 బిబి అలాన్మెంట్లో లేకపోయినా లక్షల్లో పరిహారం

- ఇల్లు కోల్పోయిన తనకు పరిహారం ఎందుకివ్వలేదు
- 50 శాతం కమిషన్ ఇస్తే ఇల్లు ఎక్కడన్నా లక్షలు పరిహారం ఇచ్చారు
- జాతీయ రహదారి విస్తరణ అధికారులపై ఉన్నత స్థాయి విచారణ చేయాలి.

జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు6;రహదారి అలాన్మెంట్లో ఇల్లు కోల్పోయిన తనకు పరిహారం ఇవ్వకుండా అసలు అలైన్మెంట్లో లేని ఇల్లు, ఇళ్ల స్థలాలకు లక్షల్లో పరిహారం ఎలా ఇచ్చారు అని బాధితులు ఓర్సు శ్రీనివాస్, కొప్పుల కోటేశ్వరరావు లు ప్రశ్నిస్తున్నారు. జీలుగుమిల్లి పట్టిసీమ 365 బిబి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా జాతీయ రహదారి విస్తరణ అధికారులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొంటున్నారు. కమిషన్ ఇచ్చే వారికి లక్షల్లో పరిహారం ఇవ్వడంతో లక్షల రూపాయలు చేతులు మారాయని శ్రీను కోటేశ్వరరావు లు ఆరోపించారు. కనకాపురం గ్రామానికి చెందిన తన ఇంటికి అధికారులకు కమిషన్ ఇవ్వలేను అని చెప్పడంతో పరిహారం ఇవ్వకుండా అధికారులు వివక్ష చూపారని ఆరోపించారు. ఇదే గ్రామంలో అసలు రహదారిలో సెంటు భూము కూడా పడని వారికి లక్షల రూపాయలు పరిహారం ఇచ్చి, కమిషన్ తీసుకున్నారని ఆరోపించారు. రహదారి అలైన్మెంట్లో లేకుండా కమిషన్ ఇస్తే ఎన్ని లక్షల రూపాయలైనా వేస్తారా అధికారులను ఎవరు అడిగేవారు లేరనా అని ప్రశ్నించారు. తన ఇంటికి పరిహారం వేయకుండా ఇంటిని తొలగించాలని అధికారులు ఒత్తిడి చేయడంతో గక్షంత్రం లేక బుధవారం తాను తన భార్య పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య కు పాల్పడడంతో అధికారులు అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2007లో మూడు సెంట్లు భూమికి ప్రభుత్వం పట్టా ఇచ్చిందని తెలిపారు. కనకాపురం గ్రామంలో ఊరి మొదలుకొని ఊరి చివర వరకు అందరికీ నష్టపరిహారం అందించి తన కుటుంబాన్ని మాత్రం నిర్లక్ష్యంగా వదిలేశారని పేర్కొన్నారు. ఇదే గ్రామంలో రహదారికి ఇరువైపులా ఉన్న కొన్ని ఇళ్లకు, ప్రార్థన మందిరాలకు రహదారి అలైన్మెంట్లో లేకపోయినా లక్షల్లో నష్టపరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. రహదారి నిర్మాణంలో ఒక అంగుళం కూడా తీయకుండా ఉన్న ఇళ్లకు లక్షల రూపాయలు ఎలా వేసారని ఆయన ప్రశ్నిస్తున్నారు. కమిషన్ ఇస్తేనే పరిహారం ఇస్తామని జాతీయ రహదారి విస్తరణ అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటికి పరిహారం ఇవ్వకుంటే ఒక్క అంగుళం కూడా భూమి ఇచ్చేది లేదని చావనైనా చస్తాను కానీ భూమిని మాత్రం ఇవ్వమని పేర్కొంటున్నారు. రహదారి విస్తరణలో కోట్లాది రూపాయలు కమిషన్లు తీసుకుంటున్న అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పరిహారం పొందడంలోఅక్రమ పద్ధతిలో లక్షల రూపాయలు పొందిన వారి వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఆయన వెల్లడించారు. తన ఇంటికి పరిహారం ఇవ్వకుండా ఖాళీ చేయాలని ఏ అధికారి ప్రయత్నించిన తమ చావే శరణ్యంగా మారుతుందని హెచ్చరించారు. ఉన్నతాధికారులు తన కుటుంబానికి పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని, లక్షల్లో కమిషన్లు తీసుకున్న జాతీయ రహదారి విస్తరణ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అడ్డతీగలలో ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి.మాలతీదేవి పర్యటన...

అడ్డతీగల పెన్ పవర్ ఆగస్టు06; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి . మాలతి దేవి గురువారం అడ్డతీగల లోఆకస్మిక పర్యటించిరు.

ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.

సందర్శనలో భాగంగా ముందుగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. పాఠశాలలో అందిస్తున్న భోజనం, అల్పాహారం, వసతి, తాగునీరు తదితర సౌకర్యాల గురించి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు సంతృప్తికరంగా సమాధానాలు ఇవ్వడంతో సభ్యురాలు సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం స్టోర్ రూమ్, వంటశాల, హాస్టల్ గదులు మరియు హాస్టల్ పరిసరాలను మరుగుదొడ్లను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రత, భోజన నిర్వహణ మరియు హాస్టల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అడ్డతీగల గిరిజన సహకార సంస్థ గోదాము ను పరిశీలించారు. గోదాములో స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని తనిఖీలు నిర్వహించారు. స్టాక్ వివరాలు అన్ని సక్రమంగా ఉండడంతో సంతృప్తి చెందారు.

ఈ కార్యక్రమంలో ఏ టి డబ్ల్యూ ఓ కృష్ణమోహన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శాంతిమతి, పాఠశాల సిబ్బంది పాల్గొని సభ్యురాలికి పాఠశాల నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.

జాబ్ మేళాలో ఉద్యోగాలకు 36 మంది ఎంపిక

రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగష్టు 06: జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం ప్రాంగణంలో గురువారం జాబ్ మేళ నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో డెల్టా అగ్రిమెఖ్ , రిలయన్స్ డిజిటల్ ఇండియా, ఎల్ ఎమ్ ఎస్ కార్పొరేట్ సర్వీసెస్ కంపనీలలో గల పలు ఉద్యోగాల కొరకు హాజరైన 105 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ మేళాలో ఉద్యోగాలకు 36 మంది ఎంపిక పొందారని, 40 మంది తదుపరి ఇంటర్వూలకు ఎంపికైనట్లు జిల్లా ఉపాధి అధికారిణి సి. హెచ్. శిరీష తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధి అధికారిణి సి. హెచ్. శిరీష, యంగ్ ప్రొఫెషనల్ సి. హెచ్.రాజ్ కుమార్,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాలో ఎల్ ఎం ఎస్ కంపెనీ రిక్రూటర్లను ఎం బి ఎ ఎం సి ఎ అర్హత ల తో నియమించారని జిల్లా ఉపాధి, నైపుణ్య అధికారి సి.హెచ్.శిరీష హర్షం వ్యక్తంచేశారు. అర్హత, నైపుణ్యం గల అభ్యర్థులను సమీకరించి తమ నియామకం ప్రక్రియను సరళతరం చేసిన జిల్లా ఉపాధి అధికారిణికి కంపెనీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

ఉన్నత ప్రమాణలతో జూనియర్ కళాశాల 2.55 కోట్లు తో నిర్మాణం: ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఆగస్టు 06: పట్టణంలో జూనియర్ కళాశాలను ఉన్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నామని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక గణేష్ నగర్ లో పి4 :విధానంలో, ప్రజల భాగస్వామ్యంతో రూ 2.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. నాణ్యత లోపాలు లేకుండా ఉన్నత ప్రమాణాలతో నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువులు ఆగకుండా ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో పి4 విధానంలో కళాశాల నిర్మాణం చేపట్టామన్నారు.

జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. కళాశాల నిర్మాణాన్ని ప్రత్యేక పర్యవేక్షణ బాధ్యతాయుతంగా పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజల సహకారంతో పి 4 విధానంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టామన్నారు. రాజకీయ దురుద్దేశాలతో ఒకరిద్దరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.విష ప్రచారాలను పట్టించుకోకుండా లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిస్వార్థంగా చేసే సేవలు, దాతృత్వ కార్యక్రమాలే శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. నిజాయితీగా పనిచేస్తే దాతలు సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం అండ

ఉచిత ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 6:ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు, వారి విద్య, అభివృద్ధి, భవిష్యత్తు కోసం ప్రభుత్వం అండగా నిలుస్తుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పాఠశాల విద్యాశాఖ -- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఎస్‌కేవీటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అలవెన్సులు, విద్యా అవకాశాలు, ఆటిజం పిల్లలకు ప్రత్యేక చర్యలు, తల్లిదండ్రులకు సహకారం వివరించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమాన విద్యావకాశాలు కల్పించడం చేస్తుందన్నారు. గతంలో రూ.3,000గా ఉన్న అలవెన్స్‌ను రూ.6,000కు పెంచి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఆటిజం చిన్నారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఇన్నీసుపేటలో ఆటిజం సెంటర్ ప్రారంభించామని చెప్పారు. ఆటిజం పిల్లలకు మెరుగైన విద్య, అవసరమైన పరికరాలు, వారి ప్రతిభను వెలికితీసే అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు నిదర్శనమన్నారు. సీఎస్ఆర్ నిధులను వినియోగించి వారి ప్రతిభను ప్రోత్సహించ గలిగితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. పిల్లలు సృజనాత్మక కార్యక్రమం ల్లో పాల్గొంటే వారి ప్రవర్తనలో సానుకూల మార్పులు వస్తాయన్నారు. ప్రభుత్వం ఈ పిల్లల పట్ల సంపూర్ణ బాధ్యతతో వ్యవహరిస్తోందని , ఈ సందర్భంగా 45 మంది విద్యార్థులకు సుమారు రూ.3.90 లక్షల విలువైన ఉచిత ఉపకరణాలను అందజేయడం సంతోషకరమన్నారు. గతంలో తల్లిదండ్రులు సదరం సర్టిఫికెట్‌ల కోసం పడ్డ ఇబ్బందులను తన దృష్టికి తీసుకు వచ్చారని, వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారం లభించిందన్నారు. సమస్యలు ఎదుర్కొంటున్న వారు అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ నెలలో కొత్త దివ్యాంగ పెన్షన్లు మంజూరు కానున్నాయని, పెన్షన్లకు సదరం సర్టిఫికెట్ తప్పనిసరి కావడంతో అడ్డంకులు ఎదురైతే కలెక్టర్‌తో కలిసి పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పెంచుతున్న తల్లిదండ్రులు, సంరక్షకులు ఎంతో సేవ చేస్తున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. తన భవాని చారిటబుల్ ట్రస్ట్ కూడా అవసరమైన సమయంలో సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. సిటీ నియోజకవర్గంలో వీరి కోసం ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌గారూ.1,56,000, ఎస్కార్ట్ అలవెన్స్‌గా రూ.1,14,000, హోం బేస్డ్ అలవెన్స్‌గా రూ.60,000, బాలికల స్టైపెండ్ అలవెన్స్‌గా రూ.3,12,000 కలిపి మొత్తం 107 మంది లబ్ధిదారులకు రూ.6,42,000 ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. ట్రాన్స్‌పోర్ట్, ఎస్కార్ట్, హోం బేస్డ్, గర్ల్ స్టైపెండ్ అలవెన్సుల ద్వారా పిల్లల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హత ఉండి అలవెన్సులు అందని వారు వెంటనే సమగ్ర శిక్ష అధికారులను సంప్రదించాలని, అధికారులు పరిష్కర చర్యలు తీసుకుంటారని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ -- సమగ్ర శిక్ష జిల్లా అధికారిణి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.ం

మెడికో విద్యార్థినికి న్యాయం చేయాలి

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు టీకే , సిటీ అధ్యక్షుడు బాలేపల్లి డిమాండ్

రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 6:

ఏవీ అప్పారావు రోడ్డులో మెడికో విద్యార్థిని ప్రియాంక కారు ఢీకొని తీవ్రంగా గాయపడిన ఘటనపై బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, సిటీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థినికి న్యాయం చేయడంతో పాటు నగరంలో పెరుగుతు న్న ర్యాష్ డ్రైవింగ్, అసాంఘిక శక్తుల ఆగడాలను అరికట్టేం దుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. గురువారం విలేకరు లతో మాట్లాడు తూ, వైద్య విద్యను అభ్య సిస్తున్న మెడికో విద్యార్థిని ప్రమాదానికి గురికావడం బాధాకర మన్నారు. ఒక వైద్య విద్యార్థి వెనుక కుటుంబ సభ్యుల ఆశలు, ఆర్థిక త్యాగాలుఉంటాయని, సమాజానికి సేవ చేయాల్సిన విద్యార్థిని ప్రమాదానికి గురికా వడం దురదృష్టక రమన్నారు. ప్రియాంక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నగరంలో అసాంఘిక శక్తుల ఆగడాలు పెరుగుతున్నాయని, దాడులు, మహిళలపై వేధింపులు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిఘా ఏర్పాటు చేయాలని సూచిం చారు. నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరుగుతుందన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల కు లక్షలాది మంది భక్తులు నగరానికి రానున్నారని శాంతి భద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, నేర నియంత్రణపై కార్యాచరణ అమలు చేయాలన్నారు. బాధితురాలు ప్రియాంకకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి మెరుగైన వైద్యం అందించాలని, ఆర్థిక సహాయం ప్రకటించా లని విజ్ఞప్తి చేశారు. నగరంలో ర్యాష్ డ్రైవింగ్, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు నిఘా బృందాలు ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

భారీ వృక్షాలు అక్రమ రవాణా అడ్డుకున్న వాహనంతో సహా స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు.

గోకవరం పెన్ పవర్ ఆగష్టు 06:--పోలవరం జిల్లా ఏ విధమైన అనుమతులు లేకుండా భారీ వృక్షాలను నర్సరీల పేరుతో అక్రమంగా తరలిస్తున్నవాహనాన్ని అడ్డుకున్న ఇందుకూరు (గోకవరం)అటవీశాఖ అధికారులు. గోకవరం మండలం కేంద్రంలో ఉన్న ఇందుకూరుపేట అటవీశాఖ కార్యాలయానికి తరలింపు. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పోలవరం జిల్లా దేవీపట్నం మండలం శరభవరం బీట్ ఉప్పయ్యపాలెం నుండి భారీ రావి చెట్టును వేర్లతో సహా పెకిలించి ఐచర్ వ్యాన్లులో తరలిస్తూ ఉన్న విషయాన్ని ఇందుకూరుపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండలరావు, సంబంధిత స్థానిక ఆఫీసర్ ప్రియాంక కు అందిన సమాచారం మేరకు దాడి చేసి భారీ రావిచెట్టుతో పాటు వాహనాన్ని పట్టుకుని గోకవరంలో ఉన్న ఇందుకూరుపేట రేంజ్ కార్యాలయానికి తరలించారు. దీనికి సంబంధించి స్థానికుల కథనం ప్రకారం దేవీపట్నం మండలం ఏజెన్సీ పరిధి శరబవరం బీట్ నుండి భారీ రావిచెట్టును కడియం నర్సరీలకంటూ అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఇందుకూరు అటవీశాఖ అధికారి కొండలరావుకి అందిన సమాచారం మేరకు తమ సిబ్బందిని అప్రమత్తం చేయడంతో తరలిస్తున్న రావి చెట్టుతో వాహనాన్ని పట్టుకోవడం జరిగిందని తెలిసింది.అటవీశాఖ పరిధిలోని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో కలప రవాణా చేయడం గాని వృక్షాలను నరకడం గానీ చట్టాలు ఇచ్చిన నేరమని అంతే కాకుండా వన్యప్రాణులను కూడా వేటాడడం నేరమని అటువంటి ఎక్కడైనా జరిగితే తక్షణం సంబందింత అధికారులకు సమాచారం ఇస్తే కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అటవీశాఖ అధికారి ప్రియాంక తెలిపారు.

దివ్యాంగునికి కూనవరం జనసేన పార్టీ ఆర్థిక సహాయం...

✷ వీల్ చైర్ వాహనం,పెన్షన్ ఇప్పిస్తామని జనసేన నాయకులు హామీ

కూనవరం,పెన్ పవర్,ఆగష్టు6. పైడిగూడెం గ్రామానికి చెందిన బత్తుల కొమరయ్య 38 కాలులో మేకు గుచ్చుకోవడంతో మోకాలి పై భాగం వరకు కాలు తీసివేయాల్సి వచ్చింది.దీంతో జీవనోపాధి కోల్పోయి కడుపేదరికంలో ఉన్న ఆయన జనసేన పార్టీని ఆశ్రయించారు.ఆయన కష్టాన్ని గుర్తించిన కూనవరం జనసేన నాయకులు మరియు జనసైనికులు స్పందించి 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు,6,100 నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ కొమరయ్యకు కాలును కోల్పోయి 5సం అయినా ఇంకా వికలాంగుల పెన్షన్ రావడం లేదని,జనసైనికులు అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రభుత్వం నుండి వీల్ చైర్ అండ్ వాహనం ఇప్పిస్తామని జనసేన నాయకులు హామీ ఇచ్చారు.మా జనసేన అది నాయకుడు కష్టంలో ఉన్నవారికి అండగా నిలిచినట్లే,ఆయన అడుగుజాడల్లో ప్రతి జనసేన కార్యకర్త కూడా పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు దాసరి నరేంద్ర కుమార్,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,మాజీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, బుడుగుల బద్రి,జనసైనికులు వాసు,కృష్ణార్జునరావు,శ్రీరామ్,సాయి,అప్పన్న,దీపక్,వెంకటేష్,అశోక్,విజయ్,పవన్,మౌళి,పండు,వంశి,రాంబాబు,చిన్ని,వెంకన్న,వివేక్,సంతోష్,బాబీ,జనసేన వీర మహిళ జయ తదితరులు.

ప్రజల సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ముచ్చకర్ల శివ ప్రసాద్

గంగవరం, పెన్ పవర్, ఆగష్టు 6: ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని టీఎన్ఎస్ఎఫ్ రంపచోడవరం నియోజకవర్గ అధ్యక్షుడు ముచ్చకర్ల శివ ప్రసాద్ అన్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడమే డోర్-టు-డోర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. గంగవరం మండలం నెల్లిపూడి గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన డోర్-టు-డోర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామస్తులను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమైన నాయకులు స్థానిక సమస్యలు, మౌలిక సదుపాయాల అవసరాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ముచ్చకర్ల శివ ప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పార్టీ నాయకులు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ సేవలందిస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ దుమ్మల రాంబాబు, బూత్ ఇన్‌చార్జ్ అలమండ సన్నేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ అవకతవకలపై రిలే నిరాహారదీక్ష.

పోలీస్ ఐలాండ్ కూడలి వద్ద పెద్దఎత్తున రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు.

తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 06.పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అవకతవకలపై రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ ఐలాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్షలో వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ కావాలని, కారకుడైన విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి 3000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలలో భారీ అక్రమాలు, అవకతవకలు జరిగాయన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి గా ఉండే హక్కు లేదని, రాజీనామా వెంటనే చేయాలన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. డీఎస్సీ ప్రక్రియలో పారదర్శకత లోపించి, వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడంపై ఈ కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ?ఎన్నికల ముందు ప్రతి నిరుద్యోగికి నెలకు 3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు రూపాయి కూడా విదారించకుండా యువతను దారుణంగా మోసం చేశారన్నారు. అమలుకాని నిరుద్యోగ భృతిపై సమాధానం చెప్పాలన్నారు. ?ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలలో విఫలం అయిందన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కింద చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు, కళాశాల యాజమాన్యాల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో పడిందన్నారు. ?విద్యార్థుల సంక్షేమాన్ని, యువత ఉద్యోగ అవకాశాలను గాలికొదిలేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ పేరుతో నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి 1500, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ వంటి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజల సమస్యలు కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాటం చేస్తుందని,. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
వరతులు వర్తిస్తాయి

గిరిజన రైతులకు "ఉద్యాన పంటలపై ఎల్-నినో ప్రభావం - తగు జాగ్రత్తలు" పై అవగాహన కార్యక్రమం

తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 06.డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం కెవికె అధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద బుట్టాయగూడెం మండలంలోని గిరిజన రైతులకు ఆయా శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటూ, గత కొన్ని సంవత్సరాలుగా లక్షలాది రూపాయలు వెచ్చించి ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించింది. ఆయా గిరిజన రైతులు జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందటం కెవికె చేస్తున్న కృషి కి నిదర్శనం.

ఈ క్రమంలో, బుట్టాయిగూడెం మండలం సీతప్పగూడెంలో రైతు సేవా కేంద్రం లో మండలంలోని గిరిజన రైతులకు "ఉద్యాన పంటలపై ఎల్-నినో ప్రభావం - తగు జాగ్రత్తలు" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా కె. ధనుంజయరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, గిరిజన రైతులకు జీవ ఎరువులు, మిరప విత్తనాలు, గడ్డి, జొన్న విత్తనాలను, ఇన్ పుట్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, "అడవిని ప్రేమిస్తూ, భూమిని గౌరవిస్తూ, ప్రకృతితో సమన్వయంగా సాగు చేయడం గిరిజన రైతుల గొప్ప జీవన విధానం. ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమిస్తూ ఉద్యాన పంటలను విజయవంతంగా సాగు చేస్తున్న ఈ గిరిజన రైతుల కృషి ని అభిందదిస్తున్నాను. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో, రైతులందరూ నీటిని ఆదా చేయాలని, నేలలో తేమను కాపాడుకోవడానికి మల్చింగ్ చేస్తూ, సేంద్రియ ఎరువుల నేలకు అందేలా చూడాలని, ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, శాస్త్రవేత్తల సూచనలు పాటించి ఎల్-నినో ప్రభావాన్ని తగ్గేలా చూసుకోవాలని " తెలియచేశారు. తదనంతరం ఉపకులప తి, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి, అనేక సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. సీఎహ్. రూత్, ఉద్యాన కళాశాల, వెంకటరామన్నగూడెం ప్రొఫెసర్ డా. ఈ. కరుణశ్రీ, కెవికె. హెడ్ ఉ సీనియర్ శాస్త్రవేత్త డా. కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. ఈ. రేఖ, డా. ఏ. దేవి వర ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

చందాలు వేసుకుని చెరువు అవుట్‌లెట్ బోదె పూడిక తీత

పెన్ పవర్ -- ఉంగుటూరు, ఆగస్టు 06 12 ఏళ్లుగా పట్టించుకోని అధికారులు -- గ్రామస్థులే రూ.25 వేలతో పనులు ప్రారంభం

అధికారులు వస్తారు.. ప్రజాప్రతినిధులు స్పందిస్తారు.. అని ఎన్నో సంవత్సరాలు ఎదురుచూసిన తోటరామచంద్రపురం గ్రామస్థులకు చివరకు నిరాశే ఎదురైంది. దీంతో గుక్కెడు మంచినీటి కోసం గ్రామస్థులే చందాలు వేసుకుని చెరువు అవుట్‌లెట్ బోదె పూడిక తీత పనులను స్వయంగా చేపట్టారు.

ఉంగుటూరు మండలం కాకర్లమూడి గ్రామపంచాయతీ పరిధిలోని తోటరామచంద్రపురం గ్రామానికి అప్పుడప్పుడు ఉంగుటూరు తాగునీటి పథకం ద్వారా నీరు సరఫరా అవుతోంది. అయితే గత కొంతకాలంగా ఆ నీరు కూడా సక్రమంగా అందడం లేదు. దొంతవరం వరకు మాత్రమే నీరు చేరుతుండగా, ఎయిర్ వాల్వుల లోపాల కారణంగా లీకేజీలు ఏర్పడి సివారు గ్రామమైన తోటరామచంద్రపురానికి తాగునీరు అందని పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలో గ్రామ చెరువులోని మురుగునీరు రంగారావు కోడులోకి వెళ్లే అవుట్‌లెట్ బోదె పూర్తిగా పూడుకుపోయింది. దాదాపు 12 సంవత్సరాల క్రితం చివరిసారిగా ఈ బోదెను తవ్వగా, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

దీంతో గ్రామస్థులే సుమారు రూ.25 వేల చందాలు సమీకరించి అవుట్‌లెట్ బోదె పూడిక తీత పనులను ప్రారంభించారు. గ్రామ సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించడంతో ప్రజలే తమ సమస్యను తామే పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని గ్రామస్థులు వాపోయారు.

అవుట్‌లెట్ బోదె పూడిక పూర్తిగా తొలగించి చెరువులోని నీటి ప్రవాహాన్ని సక్రమంగా పునరుద్ధరించాలని, అలాగే ఉంగుటూరు తాగునీటి పథకం ద్వారా గ్రామానికి నిరంతరాయంగా తాగునీరు అందేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఏలేరు ప్రాజెక్టులో లభ్యమైన యువకుడి మృతదేహం

జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 6: మండలంలోని బావారం గ్రామంలోని ఏలేరు ప్రాజెక్టులో బుధవారం గల్లంతైన వడ్డే ప్రశాంత్ కుమార్ మృతదేహం గురువారం లభ్యమైందని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ రఘునాధరావు వివరించారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ఇంజనీరింగ్ అధికారుల సమీక్షలో కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 6:నగరం లో చేపట్టిన ఇంజనీరింగ్ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సత్వరమే పూర్తి చేయాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు ఇంజనీరింగ్ విభాగ అధికారులతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి ప్రగతిపై డివిజన్ల వారీగా ఆరా తీశారు. పనుల పురోగతిని వెబ్ సైట్ లో పొందుపరచాలన్నారు. లెటర్ ఆఫ్ యాక్సప్టెన్స్ వచ్చిన వారం రోజులలో పనులు ప్రారంభం కావాలని, జాప్యం జరిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రహదారుల నాణ్యతను పరిశీలించాలని, గుంతలు కనపడకూ డదని స్పష్టం చేశారు. పార్కుల ప్యాకేజి-4 పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తాగునీటి పైపు లైన్ లు లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. లోతట్టు ప్రాంతాలలో చేపట్ట వలసిన పనులను గుర్తించాలన్నారు. కాలువల విస్తరణ, ముంపు ప్రాంతాలలో పైపుల ఆధునికీకరణపై దృష్టి సారించాలన్నారు. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మురుగు నీరు ఎక్కడా గోదావరిలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 5 ఎం ఎల్ డి, 50 మీణ సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను సెప్టెంబర్ నాటికి ,రివర్ ఫ్రంట్ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ రీటా, ఈఈ మదర్సా అలీ, మాధవి, డీఈలు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సార్వాలో ఎల్ నీనో ను ఎదుర్కొందాం జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేశ్వర రావు.

గోకవరం పెన్ పవర్ ఆగష్టు 06:-జిల్లాలో ప్రస్తుత ఎల్ నీనో పరిస్థితులలో అడపాదడపా వర్షాలు,అధిక ఉస్నోగ్రతలకు సార్వావరి పంటలో చీడపీడలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందని,రైతులు తగిన చర్యలు చేపట్టాలని జిల్లావ్యవసాయ అధికారి బి వెంకటేశ్వర రావు కోరారు.గురువారం గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో స్థానిక సొసైటీ వద్ద రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, వరిలో పలు చీడపీడల నివారణకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంనకు జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించగా, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహరావు అతిధిగా హాజరైనారు. వ్యవసాయ అధికారి పి.రాజ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మారుటేరు శాస్త్రవేత్తలైన డా. ఎన్ శ్రీనివాసరావు, ఆనంద్, అప్పారావు; వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డా. ప్రవీణ, డి ఆర్ సి ఏ డి.ఏ జయరామలక్ష్మి, కోరుకొండ ఎడిఎ డి. శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి రిని, పశు వైద్య ఏ డి ప్రభావతి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వి ఏ ఏ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, సొసైటీ ప్రెసిడెంట్ పేర్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బత్తుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నా ఈ సమావేశంలో జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.చల్లా వెంకట నరసింహరావు మాట్లాడుతూ, ఎల్ నీనో వర్షాభావ పరిస్థితి కి వరిలో ఆకునల్లి ఆశించి, ఆకులు ఎర్రబడితే, నివారణకు నీటిలో కరిగే గంధకం 3.0 మి. గ్రా . లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు. రంగంపేట మండలంలో మినుము పంటలో అధిక దిగుబడులు సాధించడం లో ఈప్రాంత రైతులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎల్ నీనో కి పాటించ వలసిన జాగ్రత్తలు తెలిపారు.

వరి పంటలో ఎండాకు తెగులు ఆశించి, ఎండాకు సోకినట్లయితే, పాత నీటిని తీసి, ఆరగట్టి, తిరిగి నీరు పెట్టాలి. నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికశీగా ఆపివేయాలి, మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎకరాకు 20 కిలోలు వేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే, కాపర్ హైడ్రాక్సయిడ్ 2.0 గ్రా 1లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.గడ్డి దుబ్బు తెగులు లేదా కాండం కుళు ళ్ళ తెగులు కనిపిస్తే, నివారణకు టెబ్యూకోనజోల్ 2.0 మి. లీ.1లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు .డా. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎలుకల నివారణకు, పంట పరిసరాల పరిశుభ్రత ముఖ్యం. గట్లను చెక్కుకొని, పొలం లో అక్కడక్కడ ఎలుక బుట్టలు అమర్చుకొంటే, వలస పోయే ఎలుకలు అందులో పడి చనిపోతాయి. ఎలుక బొరియల్లో పొగబారించాలి. బ్రోమాడియోలోన్ 2% ఎర మందును, (96 పాళ్ళు నూకలు, 2 పాళ్ళు నూనె, 2 పాళ్ళు బ్రోమాడియోలోన్ మందు మిశ్రమం) 10 గ్రాముల పొట్లాలు గా కట్టి, ఎలుక బోరియల వద్ద అమర్చాలి. రైతులు అందరూ సామూహికంగా చేపట్టాలన్నారు. కోతుల యాజమాన్యం వివరించారు.

డా. ఏ. ఆనంద్ మాట్లాడుతూ, వరి పంట లో మొవ్వు పురుగు నివారణకు, కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా లేదా క్లోరంట్రనిలిప్రోల్ 0.3 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి. లీ. లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు.

ఏ డి ఏ జయరామ లక్ష్మి వరిలో నీరు, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు విపులంగా వివరించారు.రైతు శిక్షణ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి పి. రాజ రాజేశ్వరి మాట్లాడుతూ, ఎల్ నీనో నేపథ్యంలో వ్యవసాయ శాఖ చేపడుతున్న పంటల వికేంద్రీకరణ, యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించారు. ఈ క్రాపింగ్, పంటల బీమా గురించి వివరించారు.

అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు పరిష్కారము తెలియజేసారు.

ఇదిలా ఉండగా పశుసంవర్ధక శాఖ కోరుకొండ ఏడి రైతులను ఉద్దేశించి గడ్డి విత్తనాల కోసం ప్రసంగిస్తున్న సమయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అడ్డు తగిలి జిల్లా వ్యాప్తంగా ఎల్ నీనో ప్రభావంపై స్వయంగా ప్రభుత్వమే సీరియస్ గా పని చేస్తుందని స్పష్టంగా రైతులకు సంబంధించిన ఈ సమావేశాలకు పశుసంవర్ధకశాఖ హాజరు కావాల్సి ఉందని రంగంపేట లో జరిగినప్పుడు మీరు ఎందుకు హాజరు కాలేదని నిలదీయడంతో కోరుకొండ ఏ డి ప్రభావతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు తమ తమ పరిధిలో హాజరవుతారని నాది కేవలం కోరుకొండ పరిధి మాత్రమేనని ఈ విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళతానని రంగంపేట విషయం నాకు సంబంధం లేదనే బదులిచ్చారు ఇలా ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకోవడంతో పశు సంవర్ధక శాఖ వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులకే సమన్వయం లేకపోతే రైతులను ఏ విధంగా సలహాలు సూచనలు ఇచ్చి ముందుకు నడిపిస్తారని పలువురు రైతులు గుసగుసలు ఆడుకున్నారు. పిఎసిఎస్ ఆవరణలో జరిగిన ఈ సమావేశానికి మీడియాను సోదరులుకొందరు వచ్చిన కనీసం పట్టించుకోకపోవడం పట్ల చూస్తుంటే కొంతమంది రైతులు విలేకరుల్ని వీళ్ళ పట్టించుకోవడం లేదు అంటే సాధారణ రైతు కోసం వీళ్ళు చెబుతారా ఏదో వచ్చి వెళ్ళాం అనిపించుకోవడం కోసం వచ్చారు తప్ప రైతులు మీద బాధ్యత ఉన్నట్లు కనిపించడం లేదని పలువురు రైతులు గుసగుసలాడారు. ఎంత ఎలాంటి కార్యక్రమాలు చేసిన మీడియాను గౌరవించి ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే కేవలం కాగితాలకు మాత్రమే ఇలాంటి ప్రయోగాత్మకమైన కార్యక్రమాలు ఉంటాయి తప్ప ప్రజల్లోకి రైతుల్లోకి వెళ్ళవని ఇప్పటికైనా ఒక జిల్లా స్థాయి సమావేశాలు కానీ జిల్లా స్థాయి అధికారులు కానీ వచ్చినప్పుడు ముందుగా మీడియాకు సమాచారం ఇవ్వాల్సిందేనని లేకుంటే ఎన్ని కార్యక్రమాలు చేసినా కేవలం కాగితాలకు మాత్రమే పరిమితం అవుతాయని పలువురు అంటున్నారు

గోకవరం మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా తొట్టా మల్లేశ్వరరావు

గోకవరం పెన్ పవర్ ఆగష్టు 06:-గోకవరం మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తొట్ట మల్లేశ్వరరావుని బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నియమించడం జరిగిందని గోకవరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు రైల్వే అడ్వైజరీ కమిటీ మెంబర్ బత్తుల వెంకన్న బాబు గృహం పైన ఉన్న భారతీయ జనతా పార్టీ మండల శాఖ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, గోకవరం మండల బిజెపి ఇన్చార్జి పెండెం బాబ్జి విచ్చేసి ముందుగా మండల పదాధికారులు సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

కాకినాడ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఘంటసాల గోవిందరాజులు, ఉపాధ్యక్షులు కంఠా కాశీ విశ్వనాథం ఆధ్వర్యంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా తొట్టామల్లేశ్వరరావును నియమించారు. ఈ సందర్భంగా రంబాల వెంకటేశ్వరరావు, పెండెం బాబ్జి, ఘంటసాల గోవిందరాజులు కంఠా కాశీ విశ్వనాథం, బిజెపిసీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు తదితరులు మాట్లాడుతూ ఒక బీసీ అభ్యర్థిని ప్రధానమంత్రిగా చేసినటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని అతి సామాన్యుడైన కుటుంబం నుంచి వచ్చిన నరేంద్ర మోడీ దేశ ప్రధాని పీఠాన్ని అధిరోహించారని అన్నారు.

దేశ రక్షణ విషయంలో ఎక్కడ రాజీ పడకుండా అంతర్జాతీయంగా ఎన్ని సవాళ్లు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నటువంటి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని కొనియాడారు. బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డు మెంబర్ బత్తుల వెంకన్న బాబు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ముక్కా శ్రీను, జగ్గంపేట నియోజకవర్గ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కాకి మణికంఠ కుమార్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఏగి దుర్గాదేవి, అడపా సతీష్, బి జెపి సీనియర్ నాయకులు ఉంగరాల ఆది విష్ణు, కట్టా నాగేంద్రప్రసాద్, గోసంశెట్టి సూర్యనారాయణ, కొరవటి సత్యనారాయణ, అయినాల పెద్దకాపు, గంటా వెంకటేశ్వరరావు, కాకర సుబ్బారావు, పల్లంశెట్టి గంగరాజు, శీలం కృష్ణార్జున రావు, దుళ్ళ జగదీష్, కుసుమంచి నాగేశ్వరరావు, కటకం బూరయ్య, సబ్బెళ్ళ వెంకట రామారెడ్డి, కర్రీ సూర్య మణికంఠ, కే సంగీత, పి కళావతి, కుప్పాల వీరబాబు,సుంకర త్రిమూర్తులు,ఏగి సాంబశివ, పచ్చిపులుసు సాయిరామకృష్ణ,పిల్లా సత్య నారాయణ, మార్గాని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

8నజరిగే మన్యంబంద్,ను జయప్రదంచేయండి

వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.6

ఆదివాసిగిరిజన సంఘాలఆధ్వర్యంలో 8వ.తేదీన జరిగబోవుమన్యంబంద్,కుపిలుపునిచ్చారు. 9వ.తే ది జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్నిజయప్రదంచే యాలని,మండలంలోనిగ్రామాల్లోప్రచారంచేస్తూతి రు గుత్త్నముమ్మరంగాఆదివాసినాయకులుప్రచారం చే శారు.అనంతరంగిరిజనసంఘం,నాయకులు మాట్లా డుతూ రాష్ట్రముఖ్యమంత్రి,ఎన్నికలకు ముందుఇచ్చి నటువంటి జీవో నెంబర్,3పునరుద్ధరణ కోసంహామీని, నిలబెట్టుకోవాలని,తక్షణమే,కమిటీలుపెట్టికాలయా పనచేయకుండాఉద్యోగనియామకచట్టంచేసివంద శాతంఉద్యోగాలుఏజెన్సీ ప్రాంతంలోభర్తీ చేయాలని, డిమాండ్ చేశారు.1/70 చట్టంపై సుప్రీంకోర్టులోవెంటనే రిట్ పిటి షన్,వేయాలని,డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమేస్పందించి,గిరిజనులకున్యాయంచేసే,విధ ంగా ప్రయత్నంచేయాలని,లేనిపక్షంలో ఆదివాసులందరిని ఐక్యంచేసి భారీఎత్తునఉద్యమాలు చేపడతామని, హెచ్చరించారు.ఆగస్టు9న ప్రపంచ ఆదివాసిదినోత్స వంసందర్భంగా సెలవుదినంగాప్రకటించాలని,డిమాండ్ చేశారు.ప్రభుత్వంఈదినోత్సవంకునిధులుకేటాయి ంచి, అధికారిక కార్యక్రమాలుజరపాలని,వారు కోరారు.ఈ కార్యక్రమం లోఅఖిలపక్ష ఆదివాసినాయకులుపూనెం ప్రదీప్ కుమా ర్,కారంసుందరయ్య,చిక్కాలబాలకృష్ణ, పాయంలక్ష్మణ్ రావు,పోడియంరాజు,పిట్టారామారావు, కోటంజయరాజు,కుర్సంరమేష్,తదితరులుపాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి ఊరికి అభివృద్ధి

కొంతమూరు గ్రామంలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమంలో ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు 6: ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ఊరికి అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాని దని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారంకొంతమూరు గ్రామంలో సానిటోరి యం ప్రాంతంలో "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమం" ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రెండేళ్ల సంక్షేమ విజయాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజల నుండి అభిప్రాయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ , సుమారు 100 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, తెలిపారు. కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకల ప్రాంతాల్లో సుమారు 12 కోట్ల రూపాయల పనులు మొదలు పెట్టమని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చందన లేవుట్ ప్రాంతం లో రోడ్డు ఏర్పాటు చేసామన్నారు. మైనార్టీ సంఘం కొంత భూమిని కేటాయిం చారని, మైనార్టీలకు పిన్నమరెడ్డి ఈశ్వరుడు కొంత భూమిని కేటాయించారని తెలిపారు. ఈ రోడ్డు ఏర్పాటుకు కృషి చేసిన గ్రామ పార్టీ అధ్యక్షులు పిన్నమరెడ్డిఈశ్వరుడుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మానికి హాజరైన రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఎర్ర వేణుగోపాల్ రాయుడు, మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ మాట్లాడుతూ రూరల్ నియోజ కవర్గంలో ఎమ్మెల్యే గోరంట్ల నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని, అభివృద్ధి సుమారు 2 వేల కోట్ల రూపాయలు నియోజకవర్గానికి తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుమారు 6 కోట్ల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారని, స్థానిక మసీదులో మైనార్టీలు రహదారికి కేటాయించిన స్థలానికి బదులుగా భూమి పత్రాలను ఎమ్మెల్యే సభ్యులకు అందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు వేమన నారాయణ గౌడ్, , కర్రీ అప్పలస్వామి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఉండవల్లి బంగార్రాజు, సొసైటీ అధ్యక్షులు సయ్యద్ ఉమర్, సుధీర్, కోమలి శ్రీను, సుల్తానా, శ్రీదేవి, వడ్డీ రామకృష్ణ, తాటిపాక వెంకటేశ్వరరావు, అయ్యన రావు, జనపరెడ్డి కుమార్, సత్తిబాబు, పంచాయతీరాజ్ డి.ఇ రామకృష్ణ, ఏ.ఈ సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

మంత్రికొలుసు పార్థసారథిను, మర్యాదపూర్వకంగా కలసిన,నాయకులు

- ప్రజలసమస్యలుపరిష్కారానికి ప్రత్యేక,కృషి
- టీడీపీమండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్

వి.ఆర్.పురం పెన్.పవర్ఆ.గస్టు.6

మండలంలోనిప్రజలుఎదుర్కొంటున్నపలుకీలక సమస్యలనురాష్ట్రప్రభుత్వదృష్టికితీసుకువెళ్లేం దుకుతెలుగుదేశం పార్టీమండలఅధ్యక్షులుబొర్రా నరేష్,కుమార్,ఆంధ్రప్రదేశ్,రాష్ట్రహౌసింగ్,సమా చార,అండ్,పౌరసంబంధాలశాఖమంత్రి,కొలుసు పార్థసారథిను,మర్యాదపూ ర్వకంగాకలిసి,సమ స్యలతోకూడిన,వినతిపత్రంఅందజేశారు.మండ లంలోనిగ్రామీణప్రాంతాలలోప్రజలుఎదుర్కొంటు న్న,తాగునీటి సమస్యలు,రహదారులదుస్థితివర దలకారణంగా,పోలవరంనిర్వాసితులపునరావాస సమస్యలు గృహనిర్మాణాల పెండింగ్,అంశాలు,వి ద్యుత్తుమరియువైద్యసౌకర్యాలకొరతతదితరసమ స్యలనుమంత్రిదృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగాగోదావరివరదలప్రభావంతోవి.ఆర్.పురం మండలంలోనిపలుగ్రామాల్లోప్రజలుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రహదారులు దెబ్బతినడంవల్ల రాకపోకలు స్తంభించిపోయాయని,అత్యవసర సేవలు అందడంలోఆటంకాలు ఏర్పడుతున్నాయని,మంత్రికి వివరించారు.అలాగే పోలవరంప్రాజెక్టు ప్రభావితగ్రామా లప్రజలకుసంబంధించిన పునరావాసం,పరిహారం,గృహా లస్థలాలకేటాయింపువంటి అంశాలనుత్వరితగతిన పరిష్కరించాలని,కోరారు.వినతిపత్రాన్ని,స్వీకరించిన మంత్రి కొలుసుపార్థసారథి,మండలసమస్యలపై,సాను కూలంగాస్పందించినట్లు బొర్రానరేష్ కుమార్,తెలిపా రు.ప్రజలకుఇబ్బందులుకలిగిస్తున్న సమస్యలపరిష్కా రానికి సంబంధితఅధికారులతోసమీక్షించితగినచర్యలు తీసుకునేలాచూస్తామని,మంత్రి హామీఇచ్చినట్లు పేర్కొ న్నారు.ప్రజాసమస్యలపరిష్కారమే,తమలక్ష్యమని, మండలఅభివృద్ధికిఅవసరమైన ప్రతిఅంశాన్ని ప్రభుత్వ దృష్టికి,తీసుకువెళ్లిపరిష్కారం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని,బొర్రా నరేష్ కుమార్ స్పష్టం చేశారు. మండలప్రజలసంక్షేమం,అభివృద్ధికోసంప్రభుత్వంమరింతదృష్టిసారించాలని, కోరారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

మద్యం మత్తులో యువ జంటను కారుతో ఢీ కొట్టిన యువకులు

- తీవ్ర గాయాలతో కోమా లోకి వెళ్లిన మెడికో యువతి
- ఇద్దరు యువకులు అరెస్టు, కారు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సెంట్రల్ జోన్ డిఎస్పి

రాజమహేంద్రవరం పెన్ పవర్ ఆగస్టు 6:
ఈనెల 3 తేదీన స్థానిక ఏవి అప్పారావు రోడ్డు ప్రసాదాదిత్య మాల్ వద్ద మద్యం మత్తులో ఇద్దరు యువకులు కారు నడుపుతూ స్కూటీపై మాల్ నుంచి బయటకు వస్తున్న యువ జంటను ఢీ కొట్టిన ఘటన జరిగిందని సెంట్రల్ జోన్ డిఎస్పి తెలిపారు. ఈ ప్రమాదంలో మెడిసిన్ పి జి చదువుతున్న డాక్టర్ ప్రియాంక కు తీవ్ర గాయాలు కావడంతో ఆ యువతి బ్రెయిన్ డెడ్ అయినట్లు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు తరలించినట్లు తెలుస్తోంది. ఆలస్యంగా బయటికి వచ్చిన ఈ ఘటనపై నగర ప్రజలు, రాజకీయ పక్షాల్లో విమర్శలు రావడంతో గురువారం స్థానిక ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీన జిఎస్ఎల్ మెడికల్ కళాశాలలో మెడిసిన్ పీజీ చదువుతున్న ప్రియాంక ఆమె స్నేహితుడు మల్లి వెంకట దుర్గా సాయి ఉమేష్ లు ఆదిత్య మాల్ లో స్పైడర్ మాన్ సినిమా ఫస్ట్ షో చూసి స్కూటీపై తిరిగి వెళ్తున్నారని తెలిపారు. అదే సమయంలో సెకండ్ షో చూసేందుకు మద్యం మత్తులో ఉన్న నిందితులు సూరారపు దస్వంత్, ఆంధ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్ లు సినిమా హాలు సెక్యూరిటీ సిబ్బందితో గొడవ పడ్డారని తెలిపారు. మద్యం సేవించి ఉండడంతో సినిమాకు వెళ్ళనివ్వలేదని దాంతో సెక్యూరిటీ గార్డను కొట్టి తిరిగి పార్కింగ్ చేసిన కారుతో బయటకు వస్తున్నారన్నారు. అదే సమయంలో స్కూటీపై సినిమా చూసి బయటకు వస్తున్న మెడికో ప్రియాంక ఆమె స్నేహితుడు ఉమేషు కలిసి వస్తున్న స్కూటీ ని వెనకనుంచి నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా, వేగంగా రెండుసార్లు ఢీకొట్టరని, మాల్ బయట గేటు వద్ద మూడోసారి కూడా ఢీ కొట్టి కారులో నిందితులు పరారయ్యారని డి.ఎస్.పి తెలిపారు. అదే సమయంలో రోడ్డుపై బయట నుంచి ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన వీరిద్దరిని తన కారులో స్వతంత్ర హాస్పటల్లో చేర్పించారని హోటల్లో తెలిపారు. ఉమేష్ స్టేట్మెంట్ ప్రకారం ప్రమాదం ఘటనపై ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 134/2026, కేసు నమోదు చేశామని, అదేవిధంగా సినిమా హాలు సెక్యూరిటీ గార్డులపై దాడి చేసి గాయపరిచిన మరో కేసు నమోదు చేశామని నిందితలను అరెస్టు చేశామని, ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకున్న మని డిఎస్పి తెలిపారు. ఈ సమావేశంలో సీఐ బాజీలాలు ఎస్సై పాల్గొన్నారు.

రైతులకు సొసైటీలో 27 టన్నుల యూరియా,డిఏపి సిద్ధం...

ఆన్‌లైన్‌లో రైతులకు ఎరువులు

కూనవరం,పెన్ పవర్, ఆగస్ట6.మండలంలోని రైతులకు కోతులుగుట్ట సొసైటీ నందు 27 టన్నుల యూరియా మరియు డిఏపి ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి దేవి అన్నారు. ఇకపై ఎరువుల కోసం లైన్లు అవసరం లేదని,మండలంలో పంటలు వేసిన రైతులందరూ ఏపీ ఈ ఏఎంఎస్ ఆన్‌లైన్ సిస్టం ద్వారా సులభంగా ఎరువులుపొందవచ్చని అన్నారు.చనిపోయిన రైతు పేరుపై భూమి ఉంటే ప్రస్తుతం సాగు చేస్తున్న వారసుల పేరుపైఎరువులు పొందే అవకాశం ఉంది.వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రం ఇన్చార్జి వద్ద అప్డేట్ చేసుకోవాలి. పోలవరం ముంపు భూముల రైతులకు పంటలు సాగు చేస్తున్న రైతులకు కూడా ఎరువులు పంపిణీ చేస్తారు.పట్టా పాస్‌బుక్,ఆధార్, ఫోన్ తీసుకుని రైతు సేవా కేంద్రం ఇన్చార్జి వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.సొసైటీకి గాని, షాపుకి గాని వెళ్ళేటప్పుడు రైతు తప్పనిసరిగా ఆధార్ మరియు చరవాణి తీసుకెళ్లాలని కోరారు. ఓటిపి చరవాణి కి రాని పక్షంలో థంబ్ ద్వారా కూడా తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ విషయంలో గ్రామ వ్యవసాయ శాఖకు రైతులు సహకరించాలని కోరారు.రేపటి నుండి గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమం ప్రారంభం కానుందని.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, వెటర్నరీ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులను కలిసి ఎల్-నినో ప్రభావం పై అవగాహనకల్పిస్తామని అన్నారు.

ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన

రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన టీడీపీ నాయకులు

గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 6: రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం.. ఇంటింటా తెలుగుదేశం" ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం ఎండపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 38వ బూత్ టేకుల గ్రామంలో డోర్-టు-డోర్ కార్యక్రమం నిర్వహించారు.ఐదవ యూనిట్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రేవుల అబ్బాయి రెడ్డి, కొట్టం కామిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలియజేస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు స్థానిక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ నాయకులు హామీ ఇచ్చారు. పార్టీ చేపడుతున్న ప్రజా చైతన్య కార్యక్రమాలను గ్రామస్థులు స్వాగతించగా, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల్లో నాణ్యమైన ఆహారం అందించాలి

- నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలదేవి

రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 6: పోలవరం జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలదేవి అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రంపచోడవరం, గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో ఆమె విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అడ్డతీగల జెడ్పీ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, రోజువారీ మెనూ, వంటశాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఎల్ఎస్ పాయింట్, కోనలోవ ఫెయిర్ ప్రైస్ షాపును సందర్శించి బియ్యం నిల్వలు, రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ తీరును పరిశీలించారు.

రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం, బీసీ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఆమె విద్యార్థులతో నేరుగా మాట్లాడి రోజువారీ ఆహార మెనూ, విద్యా, వసతి సదుపాయాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలపై సమాచారం సేకరించారు.ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టళ్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలులో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేసిన గంజి మాలదేవి, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమా, జిల్లా సివిల్ సప్లై అధికారి ఐ. రాజేశ్వరి, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు ,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, సహాయక గిరిజన సంక్షేమ అధికారి జె. శంభుడు, సీడీపీఓ ప్రత్యూష, డాక్టర్ నీలిమ, ఏటీఓ చిన్నబాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాఘవ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవం

- చేనేత కార్మికులు, సంఘాల ప్రతినిధులు పాల్గొనాలి
- కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 6: జాతీయ చేనేత దినోత్సవం--2026 వేడుకలను ఈనెల 7వ తేదీన జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని గజ్జలమ్మ దేవాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఉదయం 10.30 గంటలకు గజ్జలమ్మ దేవాలయం నుంచి చేనేత నడక (హ్యాండ్లూమ్ వాక్) ప్రారంభమై తాటిపర్తిలోని అపర్ణాదేవి ఆలయ ఆవరణం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం అదే ప్రాంగణంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు,సంఘాల నాయకులు, చేనేత అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ చేనేత దినోత్సవం--2026 వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్సుకరం

తల్లి పాలు వారోత్సవాల్లో సిడిపిఓ పూర్ణిమ

గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు 06:తల్లిపాలే బిడ్డకు శ్రేయస్సుకరమని జగ్గంపేట ప్రాజెక్టు అధికారిని పూర్ణిమ అన్నారు. తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రమైన గడ్డేపల్లి రామాలయం వద్ద తల్లిపాలు వారోత్సవాలు సూపర్వైజర్లు మున్నీసా, అమ్మాజీ ల ఆధ్వర్యంలో జరగకగా ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ అధికారిని పూర్ణిమ ఇచ్చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "తల్లి పాలు -- శిశువుకు తొలి టీకా, సంపూర్ణ ఆహారం" అని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది అని తెలియజేశారు.

శిశువు పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లి పాలు ఇవ్వాలి. మొదట వచ్చే పసుపు రంగు పాలు (కొలస్ట్రం) శిశువుకు అమూల్యమైన రక్షణ కవచం. ఇవి శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి అనేక వ్యాధుల నుండి కాపాడుతాయి అన్నారు.

శిశువు పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని

ఆరు నెలల తర్వాత ఇంటి ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లి పాలను కొనసాగించడం మంచిదని తెలియజేశారు

తల్లి పాల వల్ల శిశువుకు

సంపూర్ణ పోషకాహారం అందుతుందన్నారు.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది

మెదడు ఎదుగుదల మెరుగుపడుతుంది.

ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుంది.

తల్లికి కూడా తల్లి పాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు.

ప్రసవానంతరం త్వరగా కోలుకోవడం, రక్తస్రావం తగ్గడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ల ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు లభిస్తాయి అని

కుటుంబ సభ్యులు కూడా తల్లికి అవసరమైన విశ్రాంతి, పోషకాహారం మరియు మానసిక ధైర్యాన్ని అందించాలి అన్నారు.

మనమందరం కలిసి ప్రతి శిశువుకు తల్లి పాల హక్కు అందేలా కృషి చేద్దాం . ఆరోగ్యవంతమైన పిల్లలు, ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఉండేలా కృషి చేద్దాము అన్నారు.

ఈ సందర్భంగా ఆడపిల్ల పుట్టిన తల్లి తణుకు కీర్తి ఇంటి వద్ద మొక్కను నాటారు. గ్రామ టిడిపి నాయకులు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామ కృష్ణ దంపతులు ఆరుగురు మంది గర్భిణీ లకు శ్రీమంతం చేసారు .

ఈ కార్యక్రమం లో బొల్లంరెడ్డి రామ కృష్ణా గ్రామ టీడీపీ అధ్యక్షులు, పైల వెంకన్న రామాలయం చైర్మన్, చిటికెలా కన్నా బాబు కో క్లస్టర్ ఇంచార్జి పెనుగాడి నాగరాజు, నాలం వీరబాబు, డాక్టర్, ఏఎన్ఎం , మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, సూపరవైజర్ కరీమున్నిసా, అమ్మాజీ అంగన్వాడీ టీచర్స్, ఆశ లు,తల్లులు పాల్గొన్నారు.

కవల దూడలకు జన్మనిచ్చిన జెర్సీ ఆవు

జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 6: జగ్గంపేటకు చెందిన ఎస్వీఎస్ నాయుడు, సత్తి సదాశివారెడ్డి ఇంట్లోని ఒక జెర్సీ ఆవుకు రెండు దూడలు ఒకేసారి జన్మించాయి. అయితే రెండు దూడలు కూడా ఆడదూడలు కావడం విశేషం. రెండు దూడలు కూడా ఆరో గ్యంగా ఉన్నాయి. జెర్సీ ఆవుకు రెండు దూడలు ఒకేసారి పుట్టడంతో వాటిని చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరిచారు.

భారత మహిళల దక్షిణాఫ్రికా పర్యటనలో మార్పులు.. కొత్తగా టీ20 సిరీస్ ఖరారు

భారత మహిళల జట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో మార్పులు
టూర్‌కు కొత్తగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను జోడింపు
2027 ఛాంపియన్స్ ట్రోఫీ సన్నద్ధతలో భాగంగా ఈ నిర్ణయం
డిసెంబర్ 9 నుంచి 30 వరకు టెస్ట్, వన్డే, టీ20 సిరీస్‌లు
గత పర్యటనలో ఓటమికి బదులు తీర్చుకునే అవకాశం

హైదరాబాద్ పెన్ పవర్: భారత మహిళల క్రికెట్ జట్టు డిసెంబర్ 2026లో చేపట్టనున్న దక్షిణాఫ్రికా పర్యటనకు సంబంధించి కీలకమైన మార్పు చోటుచేసుకుంది. ముందుగా ఖరారైన షెడ్యూల్‌కు అదనంగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను జోడించినట్లు క్రికెట్ సౌతాఫ్రికా (సీఎస్ఏ) అధికారికంగా ప్రకటించింది. 2027 ఫిబ్రవరిలో శ్రీలంక వేదికగా జరగనున్న తొలి ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి జట్లను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ టీ20 సిరీస్‌ను చేర్చినట్లు సీఎస్ఏ స్పష్టం చేసింది. ఈ పర్యటన డిసెంబర్ 9 నుంచి 30 వరకు జరగనుంది. ఈ మార్పుతో, పర్యటన చివర్లో టీ20 సిరీస్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 26న బెనోనిలోని విల్లోమూర్ పార్క్‌లో పండుగ వాతావరణంలో 'బాక్సింగ్ డే' టీ20 మ్యాచ్ జరగనుంది. మిగిలిన రెండు టీ20 మ్యాచ్‌లు డిసెంబర్ 29, 30 తేదీలలో పోచెఫ్‌స్ట్రూమ్‌లోని ఎన్‌డబ్ల్యూసీ ఓవల్‌లో జరుగుతాయి. ఈ పర్యటన తొలుత డిసెంబర్ 9 నుంచి 12 వరకు గెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో ఏకైక టెస్టు మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. ఈ టెస్టు అనంతరం ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఈ వన్డేలు ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (×ఔజ)లో భాగం. డిసెంబర్ 16 నుంచి 22 వరకు పార్ల్, కేప్ టౌన్, బ్లూమ్‌ఫోంటెయిన్ నగరాలు ఈ వన్డే మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తాయి.

ఈ సవరించిన షెడ్యూల్‌పై క్రికెట్ సౌతాఫ్రికా సీఈఓ ఫోలెట్సీ మొసెకీ హర్షం వ్యక్తం చేశారు. "భారత పర్యటనకు టీ20 సిరీస్‌ను జోడించడం సంతోషంగా ఉంది. పండుగ సీజన్‌లో జరిగే ఈ మ్యాచ్‌లు, వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీకి మా ప్రోటీస్ మహిళల జట్టు సన్నద్ధతకు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రపంచ క్రికెట్‌లో భారత్ అత్యంత బలమైన జట్లలో ఒకటి. అలాంటి జట్టుతో మూడు ఫార్మాట్లలో తలపడటం మాకు విలువైన అనుభవాన్ని ఇస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో టీ20 ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా భారత మహిళల జట్టు దక్షిణాఫ్రికాలో ఐదు టీ20ల సిరీస్‌లో పాల్గొంది. అయితే, ఆ సిరీస్‌ను 1-4 తేడాతో కోల్పోయింది. ఇప్పుడు ఈ కొత్త సిరీస్‌తో ఆ ఓటమికి బదులు తీర్చుకునే అవకాశం భారత జట్టుకు లభించింది.

ఆ సమయంలో అమ్మాయిలతో జాగ్రత్త వైభవ్.. కాంబ్లీ, పృథ్వీ షాలలా అవ్వకూడదు: భారత మాజీ క్రికెటర్

హైదరాబాద్ పెన్ పవర్: కేవలం 15 ఏళ్లకే జాతీయ జట్టులో చోటు సంపాదించి, దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు వైభవ్ సూర్యవంశీ. అద్భుతమైన ప్రతిభతో అతి పిన్న వయసులోనే అసాధారణ విజయాలు సాధిస్తున్న ఈ యువ కెరటంపై ప్రశంసలతో పాటు, అతడి భవిష్యత్తుపై ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప ఈ యువ ఆటగాడిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై కీలక వ్యాఖ్యలు చేశాడు. 2026 ఐపీఎల్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ, ఆ తర్వాత భారత జట్టులోకి అడుగుపెట్టాడు. పురుషుల క్రికెట్‌లో అత్యంత పిన్న వయసులో అరంగేట్రం చేసిన భారత ఆటగాడిగా సచిన్ పేరిట ఉన్న రికార్డును సూర్యవంశీ తిరగరాశాడు. ఇటీవలి జింబాబ్వే పర్యటనలో తన నాలుగో మ్యాచ్‌లోనే తొలి అంతర్జాతీయ అర్ధశతకం నమోదు చేసి తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ వేగవంతమైన ఎదుగుదలపై రాబిన్ ఊతప్ప ఒక యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. "వైట్ బాల్ క్రికెట్‌లో సచిన్ కంటే పెద్ద ప్రభావం చూపగల సామర్థ్యం అతడికి ఉంది. కానీ, అతడిని ఎలా ముందుకు నడిపిస్తామన్నదే ముఖ్యం. గతంలో ఎంతో మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు భారత క్రికెట్‌లోకి వచ్చారు. వినోద్ కాంబ్లీ, పృథ్వీ షా లాంటి వాళ్లను చూశాం. 17-18 ఏళ్ల వయసులో వారు ఏమవుతారని అందరూ అంచనాలు వేశారు. కానీ, అకస్మాత్తుగా వారు దారి తప్పారు" అని గుర్తుచేశాడు. "వైభవ్‌కు ఇదే మొదటి పరీక్ష. ఇప్పుడు అతడికి 15 ఏళ్లు. మరో ఐదేళ్ల పాటు అంటే 20 ఏళ్లు వచ్చే వరకు ఆటపైనే పూర్తి ఏకాగ్రతతో ఉండగలడా? అతడిని చూసుకోవడానికి చాలా మంది ఉన్నారు. కానీ, అతను ఆటపైనే దృష్టి పెట్టాలి. అతను అన్ని రకాల ప్రకటనలు, డీల్స్‌ను తిరస్కరించడం అభినందనీయం. 18 ఏళ్లు వచ్చాక అతడిని ఓ పురుషుడిగా చూడటం మొదలుపెడతారు. అమ్మాయిల నుంచి వచ్చే అటెన్షన్ కూడా పెరగొచ్చు. అది ఆటగాళ్లను దారి మళ్లించగలదు" అని ఊతప్ప హెచ్చరించాడు. అంతేకాకుండా వైభవ్‌ను ప్రస్తుతానికి సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం ఉత్తమమని ఊతప్ప సూచించాడు. "ఈ కుర్రాడు క్రికెట్ కోసమే పుట్టాడు. విరాట్ కోహ్లీ విషయంలోనూ మనకు అలాగే అనిపించింది. అతడిని ఆ బబుల్‌లోనే బతకనివ్వండి" అని చెప్పుకొచ్చాడు. కాగా, సెప్టెంబర్ 19న ప్రారంభమయ్యే ఆసియా క్రీడల్లో వైభవ్ సూర్యవంశీ తదుపరి మ్యాచ్ ఆడనున్నాడు.

ధోనీ గది ఎప్పుడూ తెరిచే ఉంటుంది.. కానీ ఒక కండిషన్: ఆసక్తికర విషయాలు చెప్పిన రహానే

- ధోనీ అందరిలాంటి సాధారణ వ్యక్తి అని చెప్పిన రహానే
- అతని గది తలుపులు సహచరుల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని వెల్లడి
- కానీ తలుపు మూసి ఉంటే మాత్రం లోపలికి ఎవరికీ అనుమతి ఉండదని స్పష్టీకరణ
- సిరీస్‌ల సమయంలో సోషల్ మీడియా యాప్‌లను డిలీట్ చేస్తానని వెల్లడి
- బెన్ స్టోక్స్ సలహాతోనే ఈ అలవాటు చేసుకున్నానని తెలిపిన రహానే

హైదరాబాద్ పెన్ పవర్: టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ చాలా ప్రశాంతమైన, సాధారణ వ్యక్తి అని, సహచర ఆటగాళ్ల కోసం అతని గది తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని సీనియర్ క్రికెటర్ అజింక్యా రహానే అన్నాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రహానే, ధోనీతో తనకున్న అనుబంధాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నాడు.

రహానే మాట్లాడుతూ.. "ధోనీ చాలా కూల్, అందరిలాగే ఓ సాధారణ మనిషి. అతని గది తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. చాలాసార్లు మేం 10 నుంచి 15 మంది, కొన్నిసార్లు జట్టు మొత్తం ఆయన గదిలోనే ఉండేవాళ్లం. అయితే, అతని గది తలుపు మూసి ఉంటే మాత్రం ఎవరూ లోపలికి వెళ్లే సాహసం చేసేవారు కాదు" అని గుర్తుచేసుకున్నాడు. రహానే తన అంతర్జాతీయ అరంగేట్రం (టెస్టు, వన్డే, టీ20) ధోనీ కెప్టెన్సీలోనే చేయడం, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున కూడా కలిసి ఆడటం గమనార్హం.

ఇదే సందర్భంగా తాను సిరీస్‌ల సమయంలో మానసిక ప్రశాంతత కోసం సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండేవాడినని రహానే వెల్లడించాడు.

"సిరీస్ జరుగుతున్నప్పుడు నేను అన్ని సోషల్ మీడియా యాప్‌లను డిలీట్ చేస్తాను. 2017లో ఐపీఎల్‌లో కలిసి ఆడినప్పుడు ఇంగ్లండ్ ఆటగాడు బెన్ స్టోక్స్ ఈ సలహా ఇచ్చాడు. అప్పటినుంచి దీన్ని పాటిస్తున్నా" అని చెప్పాడు. గదిలో ఉన్నప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో ఏదైనా చూడటం, పుస్తకాలు చదవడం, కుటుంబంతో మాట్లాడటం వంటివి చేయడం ద్వారా మానసికంగా ఉల్లాసంగా ఉండేవాడినని రహానే వివరించాడు.

నెగెటివిటీపై తీవ్రంగా కలత చెందిన డిజిటల్ ప్రెన్సెస్

రోజ్-గోల్డ్ సీక్విన్డ్ దుస్తుల్లో మెరిసిపోతున్న రూహి సింగ్

డేటా -డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు వెండితెరపై అడుగుపెట్టడం ఒక కొత్త ట్రెండ్‌గా మారింది. లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్న డిజిటల్ తారలు సినిమాలో నటించడం వల్ల ప్రాజెక్ట్‌లకు తక్షణ ప్రచారం దక్కుతుందనేది నిజమే అయినా... ఆ ఫాలోయింగ్ థియేటర్లలో టికెట్లు తెగే మంత్రంగా మారుతుందా? లేదా? అనే అంశంపై తీవ్రమైన విశ్లేషణ మొదలైంది. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు, ట్రోలింగ్‌ను తట్టుకుంటూ ముందుకు సాగడం ఒక ఎత్తైతే, నటన ద్వారా ప్రేక్షకులను మెప్పించడం మరొక ప్రధాన సవాలుగా నిలుస్తోంది. ఇటీవల నటుడు రాఘవ్ జుయల్, ప్రముఖ కంటెంట్ క్రియేటర్ నిహారిక ఎన్ఎమ్ సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూలతలపై స్పందిస్తూ --కుచ్ తో లోగ్ కహేంగే, లోగో కా కామ్ హై కెహ్నా-- అంటూ స్పష్టం చేశారు. నెగెటివిటీని పట్టించుకోకుండా తమ పనిపై మాత్రమే దృష్టి పెడతామని చెప్పిన విధానం ప్రతికూలతలను ఎదుర్కొనే నైజానికి అద్దం పడుతోంది. అయితే సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నా అది బాక్సాఫీస్ విజయానికి గ్యారెంటీ కాదని ఇటీవలి పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఇన్‌స్టాలో 34లక్షల మంది పైగా ఫాలోవర్లు ఉన్న నిహారిక ఎన్ఎమ్ కథానాయికగా నటించిన -భాయ్ తేరా స్టార్ హై- చిత్రం మొదటి రోజు పాతిక లక్షల స్వల్ప వసూళ్లను మాత్రమే సాధించింది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ఫ్రీగా చూసే కంటెంట్‌కి ఉత్సాహం చూపే నెటిజన్లు, థియేటర్‌కి వచ్చి టికెట్ కొని సినిమా చూడటానికి కేవలం ఫాలోయింగ్ ఒక్కటే సరిపోదని ఈ ఫలితం స్పష్టం చేసింది. డిజిటల్ పాపులారిటీ వల్ల సినిమాకి ఆరంభంలో కొంత పబ్లిసిటీ లభించినా థియేటర్ రన్ అనేది పూర్తిగా నటన, కథాబలంతో పాటు ఇంకా చాలా చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో డిజిటల్ మీడియా నుండి వచ్చి నటన ద్వారా నిరూపించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. క్రియేటర్ ధర్నా దుర్గా ఓటీటీ చిత్రం -మా బహెన్-లో కనబరిచిన నటనకు ప్రేక్షకుల నుండి మంచి ప్రశంసలు దక్కాయి. సోషల్ మీడియా ఇమేజ్‌ను పక్కన పెట్టి.. పాత్రకు తగ్గట్టుగా ప్రాణం పోస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఆమె నిరూపించారు. అలాగే 20 మిలియన్ల కంటే ఎక్కువ ఫాలోవర్లు ఉన్న భువన్ బామ్ -కుకూ కీ కుండలి- చిత్రంతో వెండితెరకు పరిచయం అవుతుండగా... ఎల్విష్ యాదవ్ కూడా టైగర్ ష్రాఫ్‌తో కలిసి నటించేందుకు సిద్ధమవుతున్నారు. ముగింపుగా... సోషల్ మీడియా నెట్‌వర్కింగ్ క్రియేటర్లకు సినీ పరిశ్రమ తలుపులు సులువుగా తెరుచుకునేలా తోడ్పడవచ్చు కానీ... పరిశ్రమలో నిలదొక్కుకోవడానికి మాత్రం నిజమైన ప్రతిభ, స్క్రీన్ ప్రెజెన్స్.. నటన మాత్రమే ప్రామాణికం. ట్రోలింగ్‌ను దాటుకుని రావడం ఎంత ముఖ్యమో.. కంటెంట్ క్రియేటర్ అనే ముద్ర నుంచి బయటపడి నిజమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకోవడం అంతకంటే ప్రధానం. నటనలోని నాణ్యత, బలమైన కథనం ఉన్నప్పుడే డిజిటల్ స్టార్ల సినీ ప్రయాణం సుదీర్ఘంగా సాగుతుంది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965